జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | గురువారం 9 జూలై 2026 | సంపుటి : 16 | సంచిక : 282 | పేజీలు : 8 వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం సూర్యోదయం: 5:32 । సూర్యాస్తమయం: 6:33 చంద్రోదయం: 1:10 । చంద్రాస్తమయం: 1:23 తిథి: బహుళ నవమి ఉ. 5:52 వరకు, తదుపరి దశమి రా. 3:56 వరకు, తదుపరి ఏకాదశి నక్షత్రం: అశ్విని ఉ. 11:18 వరకు, తదుపరి భరణి యోగం: సుకర్మ ఉ. 7:27 వరకు, తదుపరి ధృతి ఉ. 4:51 వరకు, తదుపరి శూల కరణం: గరజి ఉ. 5:52 వరకు, తదుపరి వణిజ సా. 4:54 వరకు, తదుపరి భవ

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## 71 గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక
## సింగపూర్ సంస్థకు పనుల అప్పగింత

# ఫ్యూచర్‌సిటీకి మాస్టర్ ప్లాన్

హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భారత్ ఫ్యూచర్‌సిటీ అభివృద్ధి సంస్థకు మాస్టర్ ప్లాన్ సిద్ధమవుతోంది. కొన్నిరోజుల క్రితం టెండర్లను అధికారులు ఖరారు చేశారు. సింగపూర్‌లోని సీబీఆర్‌ఈ సంస్థ అర్హత సాధించింది. 9 నెలల్లో సమగ్ర బృహత్ ప్రణాళికను అందించేందుకు ఆ సంస్థ ప్రతినిధులు పనులు ప్రారంభించారు. సుమారు 820 చ.కిలోమీటర్ల విస్తీర్ణం, 71 రెవెన్యూ గ్రామాలు, 3 శాసనసభ నియోజకవర్గాలు ఫ్యూచర్ సిటీ పరిధిలో ఉన్నాయి. ఫ్యూచర్‌సిటీ కార్యాలయం వెలుపల 15 వేల ఎకరాలకు తొలుత ప్రణాళికలను రూపొందించనున్నారు. వాటిల్లో రోడ్లు, విద్యుత్, మురుగునీటి వ్యవస్థ, పరిశ్రమలకు కేటాయించే స్థలాలకు ప్రణాళికలను తయారు చేస్తున్నారు. ఇందులో కృత్రిమమేధ నగరం సహా 11 క్లస్టర్ల నిర్మాణాలు ఎక్కడ ఎలా ఉండాలో మాస్టర్ ప్లాన్‌లో ఉంటాయి. వైద్యం, పరిశోధన, పరిశ్రమలు, వినోదం, పర్యాటకం, కృత్రిమ మేధ నగరంతోపాటు ఈవీల తయారీ వంటివాటికి ప్రత్యేకంగా జోన్లు కేటాయిస్తారు. మరికొన్ని జోన్లలో ఫార్మా, హెల్త్‌కేర్, లైఫ్ సైన్సెస్ విభాగాల ఏర్పాటుకు ప్రణాళికలను రూపొందించనున్నారు.

**సింగిల్‌విండో ద్వారా నిర్మాణాలు.. పరిశ్రమలకు అనుమతులు**

మాస్టర్ ప్లాన్ అందుబాటులోకి వచ్చాక భారత్ ఫ్యూచర్‌సిటీలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు వేగంగా పూర్తయ్యేందుకు బిల్డ్‌నౌ కంటే ఆధునికంగా సింగిల్ విండో విధానాన్ని అధికారులు అమలు చేయనున్నారు. పదిరోజుల్లోపు అన్నిరకాల అనుమతులిచ్చేందుకు అవసరమైన వ్యవస్థను సిద్ధం చేయనున్నారు. మీర్‌ఖాన్‌పేట్‌లో కొత్తగా ప్రారంభమైన ఎఫ్‌సీడీఏ కార్యాలయంలోనే.. భవన నిర్మాణం, లే-అవుట్లు, పారిశ్రామిక అనుమతులు ఇవ్వనున్నారు.

## నవీన్ రెడ్డి.. నీ "నీచ చరిత్ర"
# అందరికీ తెలుసు..!




నీకు జతగా "లోకల్ కేఏ పాల్ " కుట్రలు తెలుసు

సిద్ధాపూర్ లో పేదలకు భూములు పంచింది కాంగ్రెస్ ప్రభుత్వమే

అవి లాక్కున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం

2018లోనే పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు బిఆర్ఎస్ పునాది

భూ సేకరణకు అప్పట్లో టీఎస్ఐఐసి ఉత్తర్వులు

సిద్ధాపూర్ లో 233-10 ఎకరాల భూసేకరణకు ఉత్తర్వులు జారీ చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే

80 ఎకరాలు రైతుల బినామీ పేర్లతో రూ. 9 కోట్లకు పైగా తీసుకున్నది నీ పార్టీ వాళ్లు కదా..?

# కాంగ్రెస్ కార్యకర్త శంకర్ మృతిపై మంత్రుల సంతాపం





# పార్టీల్లేవ్.. రాజకీయాల్లేవ్.. ఇక తెగించి కొట్లాడుడే..!

"సిద్దాపూర్" కోసం రాజకీయాలకతీతంగా ముందడుగు వేద్దాం


పార్టీలు, ప్రజాసంఘాలు, మీడియా మద్దతుతో కార్యాచరణను రూపొందిద్దాం..

సిద్దాపూర్ డంపు యార్డ్ ఏర్పాటును సమిష్టిగా అడ్డుకుందాం

షాద్ నగర్ లో "ఎల్‌హెచ్‌పీఎస్" రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం

ఎల్‌హెచ్‌పీఎస్ రౌండ్ టేబుల్ సమావేశంలో బిఆర్ఎస్, బిజెపి, బిఎస్పీ, సిపిఎం, ప్రజాసంఘాల నేతలు హాజరు

# గోపాల్ నగర్‌లో అక్రమ నిర్మాణాలకు ఆద్యం పోస్తుందే టౌన్ ప్లానింగ్ అధికారులు




అక్రమ సంపాదనే ధ్యేయంగా టౌన్ ప్లానింగ్ అధికారులు

లక్షలు కొట్టు...అదనపు అంతస్తులు కట్టు....అక్రమ నిర్మాణాన్ని సక్రమం చేసుకో

ఫిర్యాదులు అందుతున్న అక్రమ నిర్మాణాల వైపు కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం

తూతూ మంత్రంగా నోటీసులు...చర్యలు మాత్రం శూన్యం

అవినీతి అధికారులను...అక్రమ నిర్మాణదారులను ఆపేది ఎవరు...? ప్రశ్నిస్తున్న స్థానిక ప్రజలు

# మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ జులై 8( ప్రజా జ్యోతి )** మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా ప్రగతి నగర్‌లోని వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చౌరస్తా వద్ద ప్రగతి నగర్ (276) డివిజన్ అధ్యక్షులు బొమ్ము వెంకటేశ్వర రెడ్డి (తాతిరెడ్డి) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన జయంతి కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిలుగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, కేక్ కట్ చేసి ఆయన ప్రజాసేవలను, సంక్షేమ పాలనను స్మరించుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అన్నప్రసాదాన్ని



పంపిణీ చేశారు.హన్మంతన్న మాట్లాడుతూ, దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని పేర్కొన్నారు. రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ఇలా సమాజంలోని ప్రతి వర్గం సంక్షేమమే ధ్యేయంగా అనేక ప్రజాహిత పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్నారని అన్నారు.వైఎస్సార్ ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేసిన వైఎస్సార్ సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవడం ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జూలై 10న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే వామపక్ష విద్యార్థి సంఘాల కెజి నుండి పిజి వరకు విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి.

## ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి

**కుత్బుల్లాపూర్ జులై 8(ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని . ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది కొరత, మౌలిక వసతుల లేమి, హాస్టళ్లలో దయనీయ పరిస్థితులు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ, విద్యార్థుల భద్రత వంటి అనేక సమస్యలు పేరుకుపోయినా రాష్ట్ర ప్రభుత్వం వాటి పరిష్కారంపై నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని.. వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ జూలై 10వ తేదీన కెజీ నుండి పిజి వరకు విద్యా సంస్థల బంద్ నిర్వహిస్తున్నామని ఈ బంద్ కు విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రజలు, తల్లిదండ్రులు, మేధావులు సహకరించి విజయవంతం చేయాలని కోరుతూ నేడు జగతగిరిగుట్ట సిపిఐ కార్యాలయం వద్ద పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని, విద్యార్థుల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజాతంత్ర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 10న రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ నిర్వహించనున్నట్లు. ఈ బంద్‌కు జిల్లాలోని విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అన్ని విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని, హాస్టళ్లలో నాణ్యమైన భోజనం, తాగునీరు, వైద్య సదుపాయాలు అందించాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, మహిళా విద్యార్థుల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టి ప్రతి విద్యాసంస్థలో ఐసీసీ కమిటీలను ఏర్పాటు చేయాలని, విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని, జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ-2020) అమలును నిలిపివేసి




ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని ఈ బంద్ ద్వారా డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించడం ప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన బాధ్యత. కానీ ప్రభుత్వం ఆ బాధ్యతను విస్మరించి విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తోంది. విద్యను కాపాడుకోవడం, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడం, విద్యార్థుల హక్కులను సాధించుకోవడం కోసం జూలై 10న జరిగే విద్యా సంస్థల బంద్‌ను నియోజకవర్గం వ్యాప్తంగా విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వంశీ,ప్రవీణ్ ప్రశాంత్,విజయ్,వెంకటేష్,అహ్మద్ లు పాల్గొన్నారు.

# నవీన్ రెడ్డి.. నీ “నీచ చరిత్ర” అందరికీ తెలుసు..!

నీకు జతగా “లోకల్ కేఏ పాల్ “ కుట్రలు తెలుసు

సిద్ధాపూర్ లో పేదలకు భూములు పంచింది కాంగ్రెస్ ప్రభుత్వమే

అవి లాక్కున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం

2018లోనే పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు బిఆర్ఎస్ పునాది

భూ సేకరణకు అప్పట్లో టీఎస్ఐఐసి ఉత్తర్వులు

సిద్ధాపూర్ లో 233-10 ఎకరాల భూసేకరణకు ఉత్తర్వులు జారీ చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే

80 ఎకరాలు రైతుల బినామీ పేర్లతో రూ. 9 కోట్లకు పైగా తీసుకున్నది నీ పార్టీ వాళ్లు కదా..?

కనీసం 50 రూపాయల ముడుపులు ముట్టుకున్నట్టు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

షాద్ నగర్ ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్” సవాల్

ఉదయం 10 గంటలకే షాద్ నగర్ చౌరస్తాకు భారీగా చేరుకున్న కాంగ్రెస్ శ్రేణులు

సిద్దాపూర్ పై అఖిలపక్షం వేయండి అండగా ఉంటా..

సిద్ధాపూర్ ను రాకుండా చేసే బాధ్యత నాదే అంటూ ఎమ్మెల్యే ఉద్ఘాటన..

**కొత్తూర్ జులై 08 (ప్రజా జ్యోతి)** నేను అట్టడుగు వర్గాల నుండి రాజకీయంగా ఎదుగుతూ మండల పార్టీ ప్రెసిడెంటుగా గ్రామ సర్పంచుగా ఆ తర్వాత ఎమ్మెల్యేగా ప్రజల మన్ననలతో ఈ స్థాయికి ఎదిగానని అట్టడుగు వర్గాల నుండి ఎన్నో కష్టాలకు గురై ఈ స్థాయికి చేరుకుంటే అది చూసి ఓర్చుకోలేక నియోజకవర్గంలో ఇద్దరు నాయకులు జతై నాపై లేనిపోని విమర్శలు చేస్తూ అక్రమ ఆరోపణలు అంటగడుతూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని వారి చరిత్ర ఏమిటో నియోజకవర్గ ప్రజలకు తెలుసని, వారి నీచ చరిత్రను కడిగేందుకు ప్రజలే త్వరలో సిద్ధంగా ఉంటారని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి నిన్న మీడియా ముందు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు వాస్తవాలను చర్చించేందుకు రావాలని నవీన్ రెడ్డికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఉదయం 10 గంటలకే చౌరస్తాకు చేరుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మద్దతుగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర నాయకులు మీడియాతో మాట్లాడారు. సొంత పార్టీలోనే నీచ రాజకీయాలకు బుద్ధి చెబుతున్నారని అదంతా తమకు తెలుసని వివరించారు.

**నీ నీచ చరిత్ర ఎవరికీ తెలియనిది..**

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నిన్న మీడియా ముందు తనపై చేసిన ఆరోపణలు విమర్శలను స్వీకరించి ఇక్కడికి వచ్చానని, వాస్తవాలు ఏమిటో తాను చెప్పేందుకు వచ్చానని, నీతి నిజాయితీ దమ్ముంటే తనపై చేసిన 50 కోట్ల ముడుపుల ఆరోపణలను సాక్షాదారాలతో సహా నిరూపించాలని సవాల్ విసిరారు. తాను ఏ స్థాయి నుండి ఈ స్థాయికి వచ్చానో నియోజకవర్గ ప్రజలకు అందరికీ తెలుసని నీ చరిత్ర ఏమిటో కూడా ప్రజలకు తెలుసని అన్నారు. నీకు జతగా మరో లోకల్ కేఏ పాల్ జతై మీరు ఆడుతున్న డ్రామా అందరికీ తెలుసని అన్నారు. సదరు లోకల్ కెఏ పాల్ గత అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు పట్టగొలుసులు పంచుతానని చెప్పి మోసం చేశాడని గ్రామాల్లోకి వెళితే మహిళలు పట్టగొలుసులు అడుగుతున్నారని వీటిని తాము ప్రశ్నిస్తే సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యవహారాన్ని అడ్డం పెట్టుకొని ఆటలాడుతున్నారని ఎమ్మెల్యే శంకర్ ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్, బిజెపి నాయకులు ఇద్దరు తోడై సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ వ్యవహారాన్ని నడిపిస్తూ ప్రభుత్వంపై ఆందోళనలు ఉధృతం చేసే విధంగా తప్పుడు పద్ధతులతో కుట్ర పన్నుతున్నారని ఎమ్మెల్యే అన్నారు.

**మీకు దమ్ముంటే ఇది తెలుసుకోండి..**

2018 సంవత్సరంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ వెలుపల పారిశ్రామిక ప్రాంతాన్ని ఏర్పాటు చేసి నగరంలో కాలుష్యం లేకుండా సిద్దాపూర్ ప్రాంతంలో వీటిని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం మొదలుపెట్టిందన్నారు. 2018 సంవత్సరం 9 ఆగస్టులో అప్పటి టిఎస్ఐఐసి జోనల్ మేనేజర్ 233 ఎకరాల 10 గుంటల భూమిని భూసేకరణ కోసం ఉత్తర్వులు జారీ చేశారని వివరించారు. షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పి శంకర్ రావు హయాంలో సిద్దాపూర్ ప్రాంతంలో ఇచ్చిన ప్రభుత్వ అసైన్ భూములను గత ప్రభుత్వం లాక్కుని ఈ ఉత్తర్వుల ద్వారా అక్కడ పారిశ్రామిక ప్రాంతాన్ని ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వం జీవో ఇచ్చిందన్నారు. పేద ప్రజల వద్ద భూములు లాక్కొని ఆ భూములను అలాగే ప్రభుత్వం తన వద్ద జనరల్ గా ఉంచుకుందని అన్నారు. గత ప్రభుత్వం ఆలోచన విధానాలతోనే పారిశ్రామిక ఏర్పాటులో భాగంగా డంపింగ్ యార్డ్ కాకుండా ఎకో పార్కు నిర్మాణానికి ప్రభుత్వం జీవో 641 ఇచ్చిందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుకు సంబంధించిన సాక్షాలు తమ వద్ద ఉన్నాయని స్పష్టం చేశారు.

**మీ అవినీతి నిరూపిస్తాం రాజీనామా చేస్తావా..?**

**ముక్కు నేలకు రాస్తావా..?**

సిద్దాపూర్ భూముల్లో పారిశ్రామిక వాడ ఏర్పాటు కోసం భూములను పేదల నుండి లాక్కొని ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం నాయకుల చేతిలో పెట్టిందని తద్వారా భూముల పరిహారం పేరిట కొందరు బినామీలు రైతుల అవతారం ఎత్తి కోట్ల రూపాయలు కొల్లగొట్టి అందమైన భవంతులు కట్టుకున్నారని ఎమ్మెల్యే శంకర్ ఆరోపించారు. దానికి సంబంధించిన ప్రభుత్వ దర్యాప్తు కొనసాగుతుందని ఎవరైతే అక్రమాలకు పాల్పడ్డారో వారి ఆస్తులను అటాచ్ చేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. దాదాపు 80 మంది నకిలీ రైతుల పేరిట 9 కోట్లకు పైగా అక్రమంగా ప్రభుత్వ డబ్బులు తీసుకున్నది బిఆర్ఎస్ నాయకులు కాదా ? అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. వాళ్లే ఎమ్మెల్సీ




నవీన్ రెడ్డి పక్కన నిలబడి నిన్న ఆందోళన చేయలేదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. అక్రమార్కులను అవినీతిపరులను మీ వెంట పెట్టుకుని నన్ను ముడుపులు తీసుకున్నామంటూ మాట్లాడడం ఒక ప్రజాప్రతినిధిగా ని స్థాయికి సరిపోదని ఎమ్మెల్యే అన్నారు. 9 కోట్లకు పైగా డబ్బులు ఎలా కొల్లగొట్టి జేబుల్లో వేసుకున్నారో వాటికి సంబంధించిన సాక్షాదారాలు కూడా మీరు కోరితే ఇస్తామని అన్నారు. చౌకబారు మాటలు మానుకోవాలని సూచించారు.

**అఖిలపక్షంగా రండి అండగా ఉంటా..**

సిద్ధాపూర్ గ్రామ సమస్యపై పార్టీలకు అతీతంగా రాజకీయాలు లేకుండా ఎవరి స్వార్థం ఉండకుండా రైతుల కోసం ప్రజల కోసం నిలబడేవారు అఖిలపక్షంగా అన్ని పార్టీలతో కలిసి ఏర్పడితే తను కూడా వారితో కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. సిద్ధాపూర్ అంశంలో కొందరు స్వార్థ నాయకులు తమ అవకాశవాద రాజకీయాల కోసం వాడుకుంటున్నారని అలా కాకుండా ఈ సమస్యను పరిష్కరించడం తన బాధ్యతని తాను ఇక్కడి ప్రజలకు రుణపడి ఉన్నానని డంపింగ్ యార్డ్ లేదా ఏకో పార్క్ ఏదైనా సరే రాకుండా అడ్డుకునే సత్తా తన వద్ద ఉందని ఇందులో ఎలాంటి అనుమానాలు లేవని, తాను ఎల్లప్పుడూ ప్రజాపక్షమే అని ఎమ్మెల్యే శంకర్ ఉద్ఘాటించారు. ఎవరెన్ని రాజకీయ కుట్రలు చేసిన, ఏం చేసినా తాను కూడా ప్రజాపక్షమే అని తన వెంట సమస్య పరిష్కారం కోసం నడిచే వారికి ఎల్లప్పుడూ తాను అండగా ఉంటానని అన్నారు. ప్రజలు రైతులు మేధావులు వాస్తవాలను గ్రహించాలని సమస్యను పక్కదారి పట్టించకుండా విజ్ఞతతో ఆలోచించాలని తాను డంపింగ్ యార్డ్ కు పూర్తిగా వ్యతిరేకమని మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, రఘునాయక్, కృష్ణారెడ్డి,బాబర్ ఖాన్, ఆయా మండలాల అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్, పురుషోత్తం రెడ్డి, రమేష్, చంద్రశేఖర్, కుమార్ గౌడ్, శేఖర్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమోహన్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, ఇద్రిస్, స్థానిక కౌన్సిలర్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు జాంగారి రవి, శీను నాయక్, ముబారక్ అలీ ఖాన్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, సర్పంచులు గోపాల్ రెడ్డి, బాబు నాయక్, ఉప సర్పంచ్ అశోక్ అదేవిధంగా అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మహిళ నాయకురాలు అనసూయ, పిట్టల రజిత తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్




**కుత్బుల్లాపూర్ జులై 8(ప్రజా జ్యోతి )** వైఎస్సార్ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ షాపూర్ నగర్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నిరుపేదలు, రైతులు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు రుణమాఫీ,ఆరోగ్యశ్రీ,108 ఉచిత అంబులెన్స్ సేవలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేతగా వైఎస్సార్ గుర్తింపు పొందారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సంబంధించిన మాజీ కార్పొరేటర్, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీలు, డివిజన్ అధ్యక్షులు మాజీ అధ్యక్షులు మహిళా కాంగ్రెస్ సభ్యులు, యువజన కాంగ్రెస్ సభ్యులు, ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి విభాగం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వైఎస్ఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆ మహానేతకు ఘన నివాళులు అర్పించారు..

# రంగారెడ్డి జిల్లా అర్బన్ భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధిగా ఏ. గోపాల్ రావు నియామకం



**కూకట్ పల్లి, జూలై 08 (ప్రజా జ్యోతి) :** రంగారెడ్డి జిల్లా అర్బన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన ఏ. గోపాల్ రావును రంగారెడ్డి జిల్లా అర్బన్ భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధిగా నియమించారు. ఈ సందర్భంగా వనపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీలో పార్టీ అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, బాధ్యతలు లభిస్తాయని అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే అందరినీ కలుపుకొని పార్టీని మరింత బలోపేతం చేసి, రానున్న గ్రేటర్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఏ. గోపాల్ రావుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి

వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి




**కూకట్ పల్లి, జూలై 08 (ప్రజా జ్యోతి) :** ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు కూకట్‌పల్లి నియోజకవర్గంలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్, రహదారి సంఖ్య--11, బీ బ్లాక్‌లో వైఎస్సార్ వీరాభిమాని తెట్టెభావి ఆనంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకటేశ్వర నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి జన్మదిన కేక్‌ను కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళలు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేశారని కొనియాడారు. ఆయన ప్రజాసేవ, సంక్షేమ పాలన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఈ జయంతి వేడుకల్లో ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, ఆపాల వెంకట్ రెడ్డి, ఎడ్ల సంపత్ రెడ్డి, ఎడ్ల శ్యామ్ సుందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాజు, చందు, డివిజన్‌కు చెందిన ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రద్దీ నివారణకు సమగ్ర సర్వేలు నిర్వహించి కార్యాచరణ రూపొందించాలి:

## జాయింట్ సీపీ సన్ ప్రీత్ సింగ్





**శేరిలింగంపల్లి, జూలై 08 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు డేటా ఆధారిత కార్యాచరణ రూపొందించే లక్ష్యంతో, శేరిలింగంపల్లి ట్రాఫిక్ జోన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలతో సైబరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) సన్ ప్రీత్ సింగ్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ సమావేశంలో ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఆయన అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ సీపీ మాట్లాడుతూ, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు సమగ్ర డేటా ఆధారిత సర్వేలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా వివిధ కంపెనీల నుంచి ఏయే సమయాల్లో ఎన్ని వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయనే అంశాలపై వారం రోజుల పాటు రోజు వారీగా,సమయాల వారీగా వాహనాల లెక్కింపు చేపట్టాలని ఆదేశించారు. ఈ సర్వే ద్వారా ఉదయం, సాయంత్రం పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ తీవ్రతపై స్పష్టమైన అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. ఐటీ కారిడార్ ప్రాంతంలో పనిచేస్తున్న ఉద్యోగులు కార్‌పూలింగ్‌ను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, వాహనాల వర్గీకరణ,ట్రాఫిక్ వాల్యూం,రహదారుల సామర్థ్యంపై సమగ్ర విశ్లేషణ నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రధాన కూడళ్లు (జంక్షన్లు), ముఖ్య రహదారుల్లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును సమీక్షించి, అవి సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా పరిశీలించాలని సూచించారు. కెమెరాల జియో-ట్యాగింగ్, హై-రిజల్యూషన్ కెమెరాల అవసరం, సిగ్నల్ అబ్ర్వాక్ట్‌లు, పెలికాన్ సిగ్నల్స్, జంక్షన్ల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. అలాగే షాపింగ్ మాల్స్, హోటళ్లు, ఆసుపత్రులు,విద్యాసంస్థల వద్ద ట్రాఫిక్ పరిస్థితులను అధ్యయనం చేసి,రద్దీ సమయాల్లో ట్రాఫిక్‌ను సాఫీగా సాగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యాసంస్థల ప్రారంభ, ముగింపు సమయాల్లో విద్యార్థులు ఏ విధంగా ప్రయాణిస్తున్నారు,ట్రాఫిక్‌పై దాని ప్రభావం ఎలా ఉందనే అంశాలను కూడా విశ్లేషించాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని జాయింట్ సీపీ సూచించారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి ట్రాఫిక్ డీసీపీ రవికుమార్, శేరిలింగంపల్లి ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ హనుమంతరావు,అడిషనల్ డీసీపీ ట్రాఫిక్ అడ్మిన్ నరేందర్, ఎస్ సీ ఎస్ సీ సీఈఓ నవేద్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించిన వైయస్ఆర్

**డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి దూరదృష్టికి, ప్రజా సంక్షేమ పాలనకు చిరస్మరణీయ చిహ్నాలు**

**పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, జూలై 08 (ప్రజా జ్యోతి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్ష్యులు రాజేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో వైయస్ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా హాజరై వైయస్ఆర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక నేతలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పేదవాడి ఇంట్లో ఆరోగ్యానికి భరోసా ఇచ్చిన "ఆరోగ్యశ్రీ" ప్రాణాపాయంలో ఉన్నవారికి ఆశాకిరణమైన "108 అంబులెన్స్" ఆకలితో అలమటించే కుటుంబాలకు అండగా నిలిచిన "రూ.2 బియ్యం" ఇవన్నీ ఒక నాయకుడి పాలన కాదు, ఒక తండ్రి ప్రేమకు నిదర్శనం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, నిజమైన 'ఇందిరమ్మ రాజ్యాన్ని' పేదవాడి గడప వరకు చేర్చిన ఆయన పాలన మాకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన మహానేతగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నంతకాలం ప్రజల కోసం జీవించారు, అధికారాన్ని విడిచినా ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచి సేవ చేయాలనే ఆయన ఆశయాలను ప్రతి ప్రజాప్రతినిధి ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కుల దేశాల్, ఎండీ మొయిజ్, సాధు ప్రతాప్ రెడ్డి, డివిజన్ ల అధ్యక్షులు కలికోట శంకర్, దెండి అరవింద్ రెడ్డి, స్వరూప గౌడ్, గూడెపు నాగరాజు, డివిజన్ మహిళా అధ్యక్ష్యురాలు మారుతీ, జహంగీర్, బండి సుధా, పవన్, జిబిన్, ఆదిత్య, అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేసీఆర్ ను కలిసిన చిర్రా రవీందర్ యాదవ్

**రవీందర్ భుజం తట్టి ప్రోత్సహించిన గులాబీ బాస్**

**బిఆర్ఎస్ పార్టీని బలోపేతనం చేయాలని సూచించిన భారాస దళపతి**

**కేసీఆర్ ను మళ్లీ సీఎంగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు**

**భారాస బంపర్ మెజార్టీతో విజయం సాధించబోతుంది**

**శేరిలింగంపల్లి ఉద్యమనాయకులు చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి**



**శేరిలింగంపల్లి, జూలై 08 (ప్రజాజ్యోతి):** భారాస అధినేత కేసీఆర్ ను శేరిలింగంపల్లి ఉద్యమకారులు చిర్రా రవీందర్ యాదవ్ కలిశారు. ఏఐజీ హాస్పిటల్ లో హిమాన్షును పరామర్శించిన అనంతరం తిరుగు పయనం అవుతున్న సందర్భంలో చిర్రా రవీందర్ యాదవ్ కేసీఆర్ ను ప్రత్యేకంగా కలిశారు. చిర్రా రవీందర్ యాదవ్ ను చూసిన కేసీఆర్ బాగున్నావా అంటూ పలకరించారు. చిర్రా రవీందర్ యాదవ్ భుజం తట్టి కేసీఆర్ ప్రోత్సాహాన్ని అందించారు. యువకుడివి, మరింత దూసుకువెళ్లాలని చిర్రా రవీందర్ యాదవ్ కు సూచించారు. సరదాగా కొద్ది సేపు కేసీఆర్ ముచ్చటించారు. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన సంక్షేమాన్ని ఎవరూ చెరపలేరని, వచ్చే ఎన్నికల్లో బంపర్ మెజార్టీ సాధిస్తామన్నరు. కేసీఆర్ ను ప్రజలు మరోసారి సీఎంగా కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. తమ అధినేత కేసీఆర్ ను సీఎంగా గెలిపించుకుంటామన్నారు. అంతేకాదు.. శేరిలింగంపల్లిలో గులాబీ జెండా రెపరెపలాడబోతుందని,0పార్టీ బలోపేతం దిశగా కృషి చేస్తున్నామని చిర్రా రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో బంపర్ మెజార్టీని సాధిస్తామని బి ఆర్ ఎస్ సీనియర్ నేత చిర్ర రవీందర్ యాదవ్ తెలిపారు.

# లింగంపల్లి రైల్వే స్టేషన్లో పలు రైళ్లు ఆపాలి అభివృద్ధి చేయాలి:

## శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్చార్జి రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, జూలై 08 (ప్రజాజ్యోతి):**దలింగంపల్లి రైల్వే స్టేషన్ లో పలు రైళ్లు ఆపాలని అలాగే రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేయాలని కోరిన... బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల వినతుల మేరకు లింగంపల్లి రైల్వే స్టేషన్ లో గోదావరి ఎక్స్ప్రెస్, రాజధాని ఎక్స్ప్రెస్ , సికింద్రాబాద్ హిసార్ ఎక్స్ప్రెస్ రైళ్ళు ఇలా పలు రైళ్లు ఆపాలని, హిసార్ వీక్లీ ఎక్స్ప్రెస్ రైలును డైలీ ఎక్స్ప్రెస్ రైల్ గా మార్చాలని అలాగే రైల్వే స్టేషన్ ను సికింద్రాబాద్ తరహాలో జంక్షన్ గా అభివృధి చేయాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారిని కోరగా వారి చొరవతో దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఏ. శ్రీధర్,డిప్యూటీ జనరల్ మేనేజర్ కిరణ్ కుమార్ ని కలిసి వివరించి వినతిపత్రం అందజేసిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైదరాబాద్ లో దేశంలోని అన్ని రాష్ట్రాలు ,అన్ని ప్రాంతాల నుండి ప్రజలు వస్తారని, వెస్ట్ హైదరాబాద్ లో ఐటీ కంపెనీలు హై రేజ్ అపార్ట్మెంట్ లు పెరిగాయని,శేరిలింగంపల్లి నియోజకవర్గ చుట్టుపక్కల దాదాపు 30 నుండి 40 లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారని, మా ప్రాంత ప్రజల వినతుల మేరకు లింగంపల్లి రైల్వే స్టేషన్ లో గోదావరి ఎక్స్ప్రెస్, రాజధాని ఎక్స్ప్రెస్ ,సికింద్రాబాద్ హిసార్ ఎక్స్ప్రెస్ రైళ్ళు ఇలా పలు రైళ్లు ఆపాలని, హిసార్ వీక్లీ ఎక్స్ప్రెస్ రైలును డైలీ ఎక్స్ప్రెస్ రైల్ గా మార్చాలని అలాగే రైల్వే స్టేషన్ ను సికింద్రాబాద్ తరహాలో జంక్షన్ గా అభివృధి చేయాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని కోరడం జరిగిందని, వారి చొరవతోనే దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఏ. శ్రీధర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ కిరణ్ కుమార్ ని కలిసి సమస్యలను క్షుణ్ణంగా వివరించి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు, వారు కూడా సానుకూలంగా స్పందించి తప్పనిసరిగా పూర్తయ్యే విధంగా అన్ని విధాలుగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారన్నారు, ఈ కార్యక్రమంలో లింగంపల్లి కంటెస్టేడ్ కార్పొరేటర్ ఎల్లేష్, కాలనీ ప్రజలు జలంధర్ రెడ్డి, రాంబాబు,బాలాజీ అశోక్ పారికర్,దొరబాబు, సుందర్ లాల్,కృష్ణ మూర్తి,అజయ్ గుప్తా, రాజేంద్ర కుమార్ తివారి,వినోద్ కుమార్ జోషి, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాలకు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సంక్షేమ పథకాలు మరువలేనివి

పాపి రెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి




కూకట్ పల్లి, జూలై 08 (ప్రజా జ్యోతి) : నిరుపేదలకు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఆయన నిలిచిపోయారని పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. మహానేత, దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా తెట్టెబావి ఆనంద్ ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం పాపిరెడ్డినగర్, వెంకటేశ్వర నగర్ డివిజన్ లో గల వైయస్సార్ విగ్రహానికి శ్యామల వైఎస్ఆర్ సీపీ అధికార ప్రతినిధి, కారుమూరి వెంకట్ రెడ్డి, వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి రాజీవ్, వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.చంద్ర రెడ్డి, ఆస్బెస్టాస్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేష్, సెంట్ ఆంటోనీ స్కూల్ ప్రిన్సిపల్ జీవన్ ప్రసాద్, కె.రమణా రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరై వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ స్కూల్ ప్రీతం, ప్రసాద్ రావు, ప్రమోద్, ఆంజనేయులు, లక్ష్మణ్, విక్కీ, సునీల్, ఇర్మియ, లక్ష్మి మనమ్మ, సులోచన, నర్సింగ్ రావు తదితరులు పాల్గొని వైస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు.

# ఇందిరమ్మ ఇండ్లతో నెరవేరిన నిరుపేదల సొంతింటి కల..!

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేఖర్ రెడ్డి



**నందిగామ,జూలై 8 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల సొంతింటి కల నెరవేరిందని కొత్తూరు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తూరు మండల పరిధిలోని ఇన్ముల్ నర్వ గ్రామంలో చంద్రకళ ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇండ్లను ప్రతి పేదలకు అందిస్తామని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవికుమార్, శంకర్ నాయక్, రవి నాయక్, ప్రేమ్ నాయక్, బాబు, ఆంజనేయులు, రమేష్, రాములు, శేఖర్, ప్రవీణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరులో శ్రీ లక్ష్మీనరసింహ ఫిజియోథెరపీ క్లినిక్ ప్రారంభం

**ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్**




**నందిగామ, జూలై 08(ప్రజాజ్యోతి):** కొత్తూరు బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీనరసింహ ఫిజియోథెరపీ క్లినిక్ ప్రారంభోత్సవం గురువారం ఉదయం 10:30 గంటలకు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ హాజరుకానున్నారు. ఫిజియోథెరపిస్టు డాక్టర్ మాదారం మాధురి గౌడ్ (బీపీటీ) ఆధ్వర్యంలో ప్రారంభమవుతున్న ఈ క్లినిక్‌లో మెడ, నడుము, మోకాళ్ల నొప్పులు, సయాటికా, కీళ్ల సమస్యలు, ఇంజరీలు, పక్షవాతం అనంతర పునరావాసం, శస్త్రచికిత్స అనంతర ఫిజియోథెరపీతో పాటు పలు కండరాలు, నరాల సంబంధిత సమస్యలకు ఆధునిక పరికరాలతో చికిత్స అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి రోగి ఆరోగ్య పరిస్థితిని విశ్లేషించి ప్రత్యేక చికిత్సా విధానాలతో నొప్పి నివారణ, శరీర కదలికల మెరుగుదల, త్వరితగతిన కోలుకునేలా సేవలు అందిస్తామని పేర్కొన్నారు. క్లినిక్ ప్రతి రోజు ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 7:00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# కూకట్ పల్లి లో రోజురోజుకు పెరిగిపోతున్న ట్రాఫిక్

**జేఎన్టీయూ, కూకట్ పల్లి వై జంక్షన్లలో ట్రాఫిక్ పరిస్థితులపై ఉన్నతాధికారుల సమీక్ష**

**ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యంగా ట్రాఫిక్ నిర్వహణలో సరికొత్త మార్పులు**



**కూకట్ పల్లి, జూలై 08 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి పరిధిలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం దిశగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు చర్యలు వేగవంతం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సైబరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) సన్రైత్ సింగ్, ఐపీఎస్, డీసీపీ ట్రాఫిక్-2 శేషాద్రి రెడ్డి, అదనపు డీసీపీ ట్రాఫిక్-2 వీరన్న, కూకట్ పల్లి ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్యతో కలిసి బుధవారం జేఎన్టీయూ జంక్షన్ తోపాటు కూకట్ పల్లి వై జంక్షన్ ను ప్రత్యక్షంగా సందర్శించారు. ఈ సందర్భంగా రెండు ప్రధాన కూడళ్లలో నెలకొంటున్న ట్రాఫిక్ రద్దీ, వాహనాల రాకపోకలు, సిగ్నల్ నిర్వహణ, పీక్ అవర్స్ ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ట్రాఫిక్ సిబ్బంది నుంచి స్థానిక పరిస్థితులపై వివరాలు తెలుసుకుని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చేపట్టాల్సిన తక్షణ, దీర్ఘకాలిక చర్యలపై సమీక్ష నిర్వహించారు. వాహనదారులకు ఇబ్బందులు తగ్గేలా సిగ్నల్ వ్యవస్థలో అవసరమైన మార్పులు, ట్రాఫిక్ ప్రవాహాన్ని మరింత సులభతరం చేసే చర్యలు, సిబ్బంది సమర్థ వినియోగంపై అధికారులు పలు కీలక సూచనలు చేశారు. నగర ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యంగా ట్రాఫిక్ నిర్వహణలో మరింత సమర్థవంతమైన చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# పార్టీల్లేవ్.. రాజకీయాల్లేవ్.. ఇక తెగించి కొట్లాడుడే..!

“సిద్దాపూర్” కోసం రాజకీయాలకతీతంగా ముందడుగు వేద్దాం

పార్టీలు, ప్రజాసంఘాలు, మీడియా మద్దతుతో కార్యాచరణను రూపొందిద్దాం..

సిద్దాపూర్ డంపు యార్డ్ ఏర్పాటును సమిష్టిగా అడ్డుకుందాం

షాద్ నగర్ లో “ఎల్‌హెచ్‌పీఎస్” రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం

ఎల్‌హెచ్‌పీఎస్ రౌండ్ టేబుల్ సమావేశంలో బిఆర్ఎస్, బిజెపి, బిఎస్పీ, సిపిఎం, ప్రజాసంఘాల నేతలు హాజరు

సిద్దాపూర్ ఉద్యమంలో వ్యక్తిగత విమర్శలకు ఇక తావులేదనీ స్పష్టీకరణ

‘ఎమ్మెల్సీ” వ్యాఖ్యలపై రౌండ్ టేబుల్ సమావేశంలో తప్పుబట్టిన నేతలు

సిద్దాపూర్ ఉద్యమానికి కేటీఆర్, హరీష్ రావు





**కొత్తూర్ జులై 08 (ప్రజా జ్యోతి)** షాద్ నగర్ నియోజకవర్గాన్ని కాలుష్యకార ప్రాంతంగా మారకుండా ఈ ప్రాంత అభివృద్ధి నాశనం చేయకుండా ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా రాజకీయ విభేదాలు పక్కన పెట్టి తెగించి కొట్లాడినప్పుడే సిద్దాపూర్ డంప్ యార్డ్ ఏర్పాటు సమస్యను అధిగమించగలుగుతామని షాద్ నగర్ నియోజకవర్గ ఆయా పార్టీల నేతలు ప్రజా సంఘాల నాయకులు మేధావులు మీడియా ప్రతినిధులు తెలిపారు. లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు ఎం. రాంబల్ నాయక్ అధ్యక్షతన బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి బిఆర్ఎస్, బిజెపి, బిఎస్పీ, సిపిఎం, ప్రజాసంఘాల నేతలు బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్, డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వి నారాయణరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కే నరేందర్, సీనియర్ నేత కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, బిఎస్పీ జిల్లా కన్వీనర్ దొడ్డి శ్రీనివాస్, కార్మిక నేత పినపక ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ వెంకటరామిరెడ్డి, పటోళ్ల వెంకటేశ్వర రెడ్డి, సిపిఎం నేత ఈశ్వర్ నాయక్, రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నేత రాజు గౌడ్, కౌన్సిలర్లు గోపాల్, ఎస్పీ శివ, గౌస్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఈటా గణేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎమ్మెస్ నటరాజ్, యుగంధర్, ప్రతాప్ రెడ్డి, చీపురి రవి యాదవ్, మైనార్టీ నేత అబ్దుల్ రబ్బామి, పౌరహక్కుల సంఘం నాయకులు తిరుమలయ్య, లక్ష్మణ్ నాయక్, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, చెరుకు శివ, బాలయ్య, నందకిషోర్, బాబాగోరి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ తదితరులు పెద్ద ఎత్తున హాజరు అయ్యారు.

### సమస్య పరిష్కారానికి ఎక్కడికైనా వస్తాం – బిఆర్ఎస్ నేత వై. రవీందర్ యాదవ్ స్పష్టీకరణ

సమస్య పరిష్కారానికి రాజకీయాలకు అతీతంగా ఓ కమిటీని నియోజకవర్గస్థాయిలో ఏర్పాటు చేసి పోరాటం ఉధృతం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ ఎంపీపీ సీనియర్ నేత వై రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డంపు యార్డు ఏర్పాటు ప్రజలను తీవ్ర ఆందోళన రేకెత్తించే అంశం అని అన్నారు. ఈ ఉద్యమానికి ఎన్నో ఆటంకాలు ఏర్పడే అవకాశాలు లేకపోలేవని వాటిని అధిగమించి ముందుకు సాగాల్సిన అవసరం ఉందని సూచించారు. దాదాపు 3000 మందితో ఇటీవలే ఛలో కలెక్టరేట్ కార్యాలయాన్ని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టినట్టు పేర్కొన్నారు. అవసరమైతే ఈ ఉద్యమానికి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులు ఎప్పుడైనా ఎక్కడైనా మనకోసం సమయం ఇచ్చేందుకు హామీ ఇచ్చారని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా ఎలాంటి భాషా జాలాలకు పోకుండా జెండా ఎజెండా ఏదైనా ఎవరిదైనా పక్కన పెట్టి సిద్దాపూర్ డంప్ యార్డ్ ఏర్పాటును నిలిపి వేసేందుకు ముందుకు కదులుదామని సూచించారు. ఇక్కడ ఇద్దరు నాయకుల మధ్య కొట్లాట తమ సమస్య కాదని ఇది ప్రజా సమస్య అని దీనిని ప్రజాసమస్యగానే అర్థం చేసుకొని అందరు ముందుకు కదలాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. తమ పార్టీకి పేరు వస్తుందని రాజకీయంగా తమ బలపడాలని ఈ ఉద్యమాన్ని ఎంత మాత్రం అడ్డు పెట్టుకోబోమని ప్రజల పక్షాన నిలబడి వారి వెంట నడిచేందుకు తమ సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అవసరమైతే ప్రజాసంఘాల కింద తమ పని చేయడానికి అయినా సిద్ధమేనని రవీందర్ యాదవ్ ప్రకటించారు. డంపు యార్డ్ ఏర్పాటయితే ఈ ప్రాంతం నాశనం అవుతుందని ప్రముఖ పుణ్యక్షేత్రం జేపీ దర్గా అదేవిధంగా మరో 30 గ్రామాలు తండాల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంటుందని అన్నారు. ఈ ప్రాంతంలో అమెజాన్, పీఎంజి, పోకర్న, నాట్కో లాంటి ఎన్నో ఉన్నత పరిశ్రమలు ఉన్నాయని వాటి మనుగడ ఈ డంపు యార్డు వల్ల ప్రశ్నార్థకమవుతుందని అన్నారు. సమస్య పరిష్కారం కోసం తాము ఎవరి వెంట రమ్మన్న ఎక్కడికి రమ్మన్నా ఎమ్మెల్యే వద్దకు వచ్చి మాట్లాడమన్నా అన్నింటికీ తాము సిద్ధమని తమకు కావాల్సింది మాత్రం సమస్య పరిష్కారమని రవి యాదవ్ రౌండ్ టేబుల్ సమావేశంలో తన వైఖరి స్పష్టం చేశారు.

### ఆవేశంలో మాట్లాడితే తప్పు పడితే ఎలా..? – పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

రౌండ్ టేబుల్ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. సిద్ధాపూర్ సమస్య రాజకీయంగా పక్కదారి పడుతుందని దీనిపై దృష్టిని సారించాలని ఆయన సూచించారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఏవైనప్పటికీ ఆవేశంలో మాట్లాడే సమయంలో వాటిని పెద్దగా అధికార పార్టీ నాయకులు పట్టించుకోవడం భావ్యం కాదని అన్నారు. కక్షపూరితంగా అధికార పార్టీ నాయకులు గగ్గోలు పెట్టడం, సమస్యను పక్కదారి పట్టించే విధంగా సదరు భూముల్లో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ పేర్లు చెప్పి బెదిరింపులకు దిగడం కక్షపూరితంగా వ్యవహరించడం ఈ సందర్భంగా సరికాదన్నారు.

గత రెండేళ్లలో ఈ అక్రమాలపై ఎమ్మెల్యే ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. టిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య ఉన్న ఒప్పందమా అని ఆయన ప్రశ్నించారు. ఈ పోరాటానికి త్రిముఖ వ్యూహం అవసరం అని అన్నారు. ఉద్యమాన్ని వర్గీకరణ చేసి అన్ని విధాల ఒత్తిడి చేయడం అదేవిధంగా హైకోర్టులో న్యాయపోరాటం, గ్రీన్ ట్రిబ్యునల్ కు ఫిర్యాదు చేయడం వల్ల ఫలితం దక్కుతుందని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ప్రతిపక్షాలు విమర్శిస్తే అధికార పక్షం సంయమనం పాటించాలని ఎమ్మెల్యే ఎదుగుతాడికి దిగడం సమంజసం కాదన్నారు.

ఇది ప్రజా సమస్య – ఆ ఇద్దరి నేతల వ్యక్తిగత రాజకీయాలు అనవసరం

### బీఎస్పీ పార్టీ నేత దొడ్డి శ్రీనివాస్

సిద్ధాపూర్ ఉద్యమం పక్కదారి పట్టించేలా నిన్న ఈరోజు జరిగిన సంఘటనలు బాధాకరమని దొడ్డి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇద్దరి మధ్య జరుగుతున్న రాజకీయ ఘర్షణ ఈ ఉద్యమానికి ఏమాత్రం సంబంధం ఉండకూడదని అన్నారు. ప్రాంతం అభివృద్ధి మంటగలుస్తుంటే ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వ్యాఖ్యలు తదుపరి ఎమ్మెల్యే చర్యలపై ప్రజలు చర్చించుకుంటున్నారని అసలైన సమస్య పక్కదారి పట్టడం సరికాదన్నారు. ఈ ప్రాంతంపై ప్రేమ ఉంటే ప్రజలు గెలిపించినందుకు వారు చట్టసభల్లో శాసనసభ, శాసనమండలిలో ఇరువురు నేతలు ఈ అంశంపై తేల్చలన్నారు. అంతేతప్ప ఇద్దరి మధ్య యుద్ధాన్ని ఈ ఉద్యమానికి రుద్దవద్దని ఇరు పార్టీలకు విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ కొట్లాట ఇది ఎంత మాత్రం కాదని శ్రీనివాస్ అన్నారు. బిఎస్పి పార్టీ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని అన్నారు.

### ఉన్నోడు విదేశాలకు పోతే – మేమేం చేయాలి – రాజా వరప్రసాద్

భారతదేశంలో ప్రతిఏటా 3 లక్షల మంది దేశాన్ని వదిలి బ్రతుకుతెరువుకు విదేశాలకు వెళ్ళిపోతున్నారని ఇండియాలో అలాంటి దౌర్భాగ్య పరిస్థితులు పాలకులు నెలకొల్పుతున్నారని తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్ ఆవేదన వెలిబుచ్చారు. సిద్ధాపూర్ లాంటి పరిస్థితులు రాష్ట్రమంతటా ఏర్పడితే పరిస్థితి ఏమిటని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 2034లో సీఎంగా ఉంటానని చెప్తున్నాడని ఆ తర్వాత విదేశాలకు ప్రయాణం చిత్తగిస్తాడని రాజకీయ విమర్శలు చేశారు. ఫోర్త్ సిటీ పేరిట 25వేల ఎకరాలను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు సిద్ధం అవుతున్నారని అక్కడ లేని డంపింగ్ యార్డులు షాద్ నగర్ కు మాత్రమే ఎందుకని ప్రశ్నించారు. ఆమన్ గల్ అవతల గుట్టలలో ఈ డంపింగ్ యార్డులు పెట్టాలని డిమాండ్ చేశారు. సేవ్ షాద్ నగర్ నినాదని ముమ్మరచేసి ఉద్యమం ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని రాజావరప్రసాద్ స్పష్టం చేశారు.

### బిజెపి మద్దతు – అందె బాబాయ్య

సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యవహారానికి ఉద్యమానికి భారతీయ జనతా పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతుందని అందే బాబయ్య తెలిపారు. పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతి ఎంత ఎత్తులో ఉందో ఇక్కడ ఈ నియోజకవర్గం కూడా అంత ఎత్తున ఉందని, ఇక్కడ జేపీ దర్గా పుణ్యక్షేత్రం కూడా ఉందని, ఇంకా ఎన్నో వనరులు ఉన్న ఈ నియోజకవర్గం చేతులారా నాశనం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకు రావడం బాధాకరమని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ చర్యను ఆపేందుకు ఏకతాటిపైకి అందరు రావాలని బాబయ్య స్పష్టం చేశారు.

### గిరిజనులు బాగుపడడం ఇష్టం లేదా..?

నియోజకవర్గంలో గిరిజన తండాల ప్రజలు బాగుపడడం ప్రభుత్వానికి ఇష్టం లేదా అని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా సీఎం రేవంత్ రెడ్డి తన నియోజకవర్గంలో లగచర్ల లో గిరిజనుల తండాలను విధ్వంసం చేసే కుట్ర చేశారని ఇప్పుడేమో మా నియోజకవర్గాన్ని ఒక చెత్త కేంద్రంగా మార్చడం దౌర్భాగ్యం అని అన్నారు. 30 గ్రామాలు, 8 తండాలు సర్వనాశనం అయ్యే ప్రమాదం ఉందని అన్నారు. రౌండ్ టేబుల్ సమావేశం సందర్భంగా అందరు చేసిన సూచన సలహాలను పాటించి కలిసికట్టుగా నియోజకవర్గంలో పెద్ద ఉద్యమాన్ని తీసుకువచ్చి ప్రభుత్వాన్ని కదిలేలా చేద్దామని నాయక్ అన్నారు.

### వెనకడుగు వేసే ప్రసక్తే లేదు – ఎమ్మె సత్యనారాయణ

సిద్ధాపూర్ ఉద్యమంలో ఎవరికి ఎప్పుడు భయపడే ప్రసక్తే లేదని సమస్య పరిష్కారం అయ్యేవరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ సత్యనారాయణ స్పష్టం చేశారు. పథకం ప్రకారం స్థానిక ఎమ్మెల్యే ఈ జీవోలు తెచ్చారని వారికి తెలియకుండా ఏదీ జరగలేదని అన్నారు. ఇంకా మభ్య పెట్టాలని చూస్తే ఊరుకోమని అన్నారు.

### వ్యక్తిగత విమర్శలు బెదిరింపులు వద్దు..

సిద్ధాపూర్ ఉద్యమంలో కొన్ని అపశృతులు దొర్లుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నీ వ్యక్తిగతంగా టార్గెట్ చేసి రాళ్లతో కొట్టాలని, చంపాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, సీనియర్ మైనార్టీ నేత అబ్దుల్ రబ్బామీ స్పష్టం చేశారు. అదేవిధంగా బిజెపి నేత అందే బాబయ్య, దొడ్డి శ్రీనివాస్, పౌర హక్కుల నేత తిరుమలయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, సిపిఎం నేత ఈశ్వర నాయక్ తదితరులు అభిప్రాయపడ్డారు. అదేవిధంగా ముదుపుల వ్యవహారంలో తప్పుడు విమర్శలు చేయొద్దని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో వ్యక్తిగత విమర్శలకు తావు లేదని పోరాటం నీరుగార్చకుండా అందరూ కలిసికట్టుగా ఉద్యమాలను ఉధృతం చేయాలన్నారు.

### రాజకీయ విమర్శల ముసుగులో సమస్య పక్కదారి – పినపాక ప్రభాకర్

రాజకీయ విమర్శల మధ్య సిద్దాపూర్ సమస్య పక్కదారి పడుతుందని కార్మిక నేత పినపాక ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో ఆందోళనలు చెలరేగుతుంటే ఎమ్మెల్యే పట్టించుకోని జీఓ రద్దు చేయిస్తే ప్రతిపక్షాలకు శ్రమ తగ్గుతుందని ఎమ్మెల్యేకు కూడా మంచి పేరు వస్తుందని అన్నారు. రాజకీయాల్లో కొతీతంగా ఓ కమిటీని ఏర్పాటు చేసి అన్ని వర్గాల మద్దతు కూడగట్టుకుని సమస్య పరిష్కారానికి ఆందోళనలు ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం ఈ సమస్య పక్కదారి పట్టించే విధంగా అధికార పార్టీ నాయకులు పావులు కదుపుతున్నారని ఈ వ్యవహారం గత రెండు రోజులుగా మరోవైపు మల్లుతుందని అన్నారు.

### పాలు తేనెలతో అభిషేకం చేస్తాం మిత్రమా..

641 జీవో రద్దు చేయిస్తే మా పాత మిత్రుడు ఎమ్మెల్యే శంకర్ కు పాలు తేనెలతో అభిషేకం చేయిస్తానని బిఆర్ఎస్ సీనియర్ నేత పటోళ్ల వెంకటేశ్వర రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే శంకర్ సామర్థ్యం గురించి తనకు తెలుసని ఆయన వెంట కలిసి నడిచిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. మంచి సమర్థుడని ఆయన తలుచుకుంటే జీవో రద్దు అవుతోందని వెంటనే ఆ దిశగా ప్రయత్నం చేపట్టాలని అలా చేస్తే తను పాలు తేనెలతో అభిషేకం చేస్తానని వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. బంగారం లాంటి షాద్ నగర్ చిత్త నియోజకవర్గంగా మారకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

# శ్రీరాముని ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మణికొండ అల్కాపూర్ టౌన్షిప్ లో శ్రీరామ దేవాలయం మూడవ వార్షికోత్సవం

పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, దేవాలయంలో ప్రత్యేక పూజలు




**రాజేంద్రనగర్, జూలై 08 (ప్రజా జ్యోతి)** శ్రీరాముని ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ అల్కాపూర్ టౌన్షిప్ లోనే శ్రీరామ దేవాలయం మూడవ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ఆలయ అర్చకుల వేద మంత్రచారణల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు తీర్థప్రసాదాలు అందించి శాలువాలతో సత్కరించి ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు మన సనాతన ధర్మానికి ప్రశాంతతకు నిలయమన్నారు. శ్రీ రామచంద్రుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో,అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయంలో వార్షికోత్సవాన్ని ఇంత అద్భుతంగా ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించిన ఆలయ కమిటీ నాయకులకు సభ్యులకు కాలనీవాసులకు అయిన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ,ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్యులు, భక్తులు, అల్కాపూర్ టౌన్షిప్ కాలనీవాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆంధ్ర--తెలంగాణ రాధా--రంగా మిత్రమండలి ధర్మ సేవా సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నారాయణ జయప్రకాశ్ నియామకం



**కూకట్ పల్లి, జూలై 08 (ప్రజా జ్యోతి) :** ఆంధ్ర--తెలంగాణ రాధా--రంగా మిత్రమండలి ధర్మ సేవా సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా తనను నియమించిన సంస్థ వ్యవస్థాపకులు పన్నాస పూర్ణచంద్రరావు (కాళ్లపాలెం బుజ్జి)కు నారాయణ జయప్రకాశ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రంగా అభిమానుల సేవలో అంకితభావంతో పనిచేస్తానని, సంస్థ అభివృద్ధికి తన వంతు కృషిని నిరంతరం కొనసాగిస్తానని పేర్కొన్నారు. అనంతరం ఆయన ఆర్కెపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు పొందారు. ప్రజలకు, రంగా అభిమానులకు మరింత సేవ చేయాలని ఆర్కెపూడి గాంధీ సూచిస్తూ ఆశీర్వదించారు. అలాగే భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వర్ రావును కలిసి ఆయన ఆశీర్వాదాలు కూడా పొందారు. అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు, అభిమానులకు ఎల్లప్పుడూ సేవ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ కోశాధికారి రొక్కం శంకర్, తెలంగాణ మహిళా అధ్యక్షురాలు ద్రాక్ష వేణి, తెలంగాణ కార్యదర్శి దామెర్ల రామచంద్ర, శేరిలింగంపల్లి అధ్యక్షుడు సురేష్, నాగరాజన్, జిల్లెల దేవరాజులు, పార్థసారథి, రంగా అభిమానులు అల్లూరి రామ్ రాజ్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు నర్సింగ్ రావు, సాయి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నారాయణ జయప్రకాశ్ సంస్థ అభివృద్ధికి, ప్రజా సేవకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని మరోసారి పునరుద్ఘాటించారు.ơ

# సమతామూర్తిని దర్శించుకున్న కేంద్ర సమాచార, ప్రసార శాఖ జాయింట్ సెక్రటరీ పృథుల్ కుమార్



**రాజేంద్రనగర్, జూలై 08 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ లోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో కేంద్ర సమాచార, ప్రసార శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీ పృథుల్ కుమార్ బుధవారం తన కుటుంబ సమేతంగా ఆశ్రమం లోని సమతామూర్తి స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ నీ సందర్శించారు. 216 అడుగుల ఎత్తున్న భగవద్ రామానుజాచార్యుల విగ్రహాన్ని దర్శనం చేసుకొని సువర్ణ విగ్రహాన్ని వారు దర్శించుకుని, ప్రత్యేక పూజలో వారు పాల్కొన్నారు. అనంతరం ఆవరణలోని 108 దివ్యదేశాల నమూనా ఆలయాలను, భద్రవేదిలోని డిజిటల్ లైబ్రరీ, సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికి తీర్థప్రసాదాలను అందజేశారు. సమతామూర్తి కేంద్ర విశిష్టత, రామానుజాచార్యుల సమానత్వ సందేశం అద్భుతంగా ఉన్నాయని ఈ సందర్భంగా వారు కొనియాడారు.

# బోయినపల్లి ప్రజల దశాబ్దాల కల సాకారం -- జి.ఎం. అంజయ్య హిందూ స్మశాన వాటికకు అధికారిక హద్దుల నిర్ణయం



**బోయినపల్లి, జూలై 8 (ప్రజా జ్యోతి):** బోయినపల్లిలోని జి.ఎం. అంజయ్య హిందూ స్మశాన వాటికకు అధికారిక హద్దులు నిర్ణయిస్తూ తిరుమలగిరి మండల రెవెన్యూ అధికారులు బుధవారం సర్వే నిర్వహించారు. దీంతో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.తిరుమలగిరి మండలం, న్యూ బోయినపల్లి పరిధిలోని సర్వే నంబర్ 228లో ఉన్న 11.1 గుంటల భూమిపై గతంలో ఆక్రమణల వివాదం నెలకొనడంతో, జి.ఎం. అంజయ్య హిందూ స్మశాన వాటిక కమిటీ సభ్యులు అధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన రెవెన్యూ అధికారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూమిని క్షుణ్ణంగా సర్వే చేసి, శాశ్వత సరిహద్దు రాళ్లను ఏర్పాటు చేసి హద్దులను అధికారికంగా నిర్ణయించారు.ఈ సందర్భంగా జి.ఎం. అంజయ్య హిందూ స్మశాన వాటిక కమిటీ అధ్యక్షుడు కొండల్ యాదవ్ మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా స్పష్టమైన హద్దులు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, నేడు ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం ఆనందదాయకమని అన్నారు. ఈ భూమి పూర్తిగా హిందూ స్మశాన వాటిక అవసరాల కోసమే కేటాయించబడిందని, భవిష్యత్తులో ఎలాంటి ఆక్రమణలను సహించబోమని అధికారులు స్పష్టం చేసినట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో కంటోన్మెంట్ ప్రాంత ప్రజలు, కాలనీ పెద్దలు హర్షం వ్యక్తం చేస్తూ రెవెన్యూ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సర్వే కార్యక్రమంలో తిరుమలగిరి మండల రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, జి.ఎం. అంజయ్య హిందూ స్మశాన వాటిక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత భారతదేశ నిర్మాణానికి సమష్టి కృషే కీలకం:

తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు

సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ సమగ్ర అవగాహన కార్యక్రమం







**శేరిలింగంపల్లి, జూలై 08 (ప్రజాజ్యోతి):** మాదకద్రవ్య రహిత సమాజ స్థాపనకు చట్టాన్ని అమలు సంస్థలు, విద్యాసంస్థలు, సమాజం, పౌరులు సమన్వయంతో ముందుకు సాగాలని తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కళాశాలలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ నిర్వహించిన నషా ముక్త్ భారత్ అభియాన్ సమగ్ర అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు .మాదకద్రవ్యాల మహమ్మారిని అంతమొందించడానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, సమష్టి కృషితోనే ఈ పోరాటంలో విజయం సాధించగలమని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణ పోలీసులు తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ.. నిరంతర నిఘాతో పాటు టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ 1908 ద్వారా ప్రజలు అందిస్తున్న సమాచారం రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ నెట్‌వర్క్‌లను గుర్తించడానికి, వాటిని నిర్మూలించడానికి ఎంతగానో దోహదపడుతోందని శ్రీనివాసరావు తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా దేశ యువతకు పెద్ద ముప్పుగా మారిందని, నిందితులు ముఖ్యంగా విద్యార్థులను, విద్యాసంస్థలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు విద్యార్థులలో,ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విద్యాసంస్థల సీఈఓ ప్రొఫెసర్ లింబాద్రి మాట్లాడుతూ.. ఆన్‌లైన్, సైబర్ నేరాలతో పాటు డ్రగ్స్ వ్యసనం నేడు యువతకు,కుటుంబాలకు, దేశ భవిష్యత్తుకు పెద్ద సవాలుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ,బలమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని, తోటివారిలో కూడా అవగాహన పెంచాలని ఆయన కోరారు. ఈ ప్రచారంలో అందరూ చురుగ్గా పాల్గొని,ఇక్కడ తెలుసుకున్న విషయాలను తమ కుటుంబాలకు, సమాజానికి చేరవేయాలని వక్తలు కోరారు. తద్వారా నషా ముక్త్ భారత్ నిర్మాణ సమష్టి కృషిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విద్యాసంస్థల ఎవాల్యువేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ యాదగిరి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేఖర్ మట్టా, అధ్యాపకులు, విద్యార్థులు,సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా కావేటి నాగార్జున...మూసాపేట్ డివిజన్ నూతన అధ్యక్షుడిగా తూమ్ సంతోష్

శుభాకాంక్షలు తెలియజేసిన పాత్రికేయులు



**కూకట్ పల్లి, జూలై 08 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా కావేటి నాగార్జున, మూసాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా తూమ్ సంతోష్ అధ్యక్ష బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు పాత్రికేయులు దాదే వెంకట్, పంతం వెంకటేష్, ఆర్కే రాజు, కుల్ల రాజు మూసాపేట్ లోని వారి కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ బాధ్యతను నాకు అప్పగించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నాపై ఉంచిన విశ్వాసానికి నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, నా రాజకీయ ప్రస్థానంలో అండగా నిలిచిన ప్రతి నాయకుడు, కార్యకర్త, మిత్రుడు, శ్రేయోభిలాషి, కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమమే నా రాజకీయ ప్రయాణానికి మార్గదర్శకాలు అని అన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీకి మరింత చేరువ చేయడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. నాపై విశ్వాసం ఉంచి ఈ గౌరవప్రదమైన బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల సేవలో, కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తానని హామీ ఇచ్చారు.

# ప్రతిభను తక్కువగా అంచనా వేయొద్దు... అది విద్యా వ్యవస్థకు ప్రమాదకరం

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యాసంస్థల్లో గుర్తింపు, ప్రోత్సాహం, నైతిక నాయకత్వమే నిజమైన విజయం

రాంపల్లి, జూలై 8 (ప్రజాజ్యోతి):ఽ"కొన్నిసార్లు మనల్ని ఇతరులు తక్కువగా అంచనా వేయనివ్వడమే గొప్ప ప్రయోజనం" అనే సూక్తి ఇటీవల సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా కనిపిస్తోంది. వ్యక్తిగత జీవితంలో కొన్ని సందర్భాల్లో ఇది ఒక మానసిక వ్యూహంగా ఉపయోగపడవచ్చు. అయితే ఈ భావనను విద్యా వ్యవస్థలో, ముఖ్యంగా విద్యార్థుల అభివృద్ధి, అధ్యాపకుల పనితీరు, నాయకత్వం, సంస్థాగత సంస్కృతికి వర్తింపజేస్తే దాని ప్రభావం తీవ్రమైనదిగా మారుతుంది.

విద్యాసంస్థలు కేవలం పరీక్షల్లో ఉత్తీర్ణులను తయారు చేసే కేంద్రాలు కావు. అవి వ్యక్తిత్వాన్ని నిర్మించే పవిత్ర ప్రాంగణాలు. అక్కడ ప్రతి విద్యార్థి ఒక అవకాశం, ప్రతి ఉపాధ్యాయుడు ఒక మార్గదర్శి, ప్రతి నిర్వాహకుడు ఒక బాధ్యతాయుత నాయకుడు. అలాంటి చోట ఎవరి సామర్థ్యాన్నైనా ముందుగానే తక్కువగా అంచనా వేయడం విద్యా స్ఫూర్తికి విరుద్ధం. ప్రతి విద్యార్థి ఒకే విధంగా నేర్చుకోడు. కొందరు తరగతి గదిలో మెరవొచ్చు. మరికొందరు పరిశోధనలో ప్రతిభ కనబరుస్తారు. ఇంకొందరు క్రీడల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో, నాయకత్వంలో లేదా సామాజిక సేవలో విశిష్టతను చాటుతారు. ఒకే ప్రమాణంతో అందరినీ కొలవడం న్యాయం కాదు. ప్రతిభ అనేక రూపాల్లో ఉంటుంది. దానిని గుర్తించడం విద్యాసంస్థల ధర్మం.కొన్ని సందర్భాల్లో వ్యక్తిగత అభిప్రాయాలు, అపోహలు, ప్రాంతీయత, వ్యక్తిగత ఇష్టాయిష్టాలు, పదవుల పోటీ లేదా అపార్థాల కారణంగా ప్రతిభావంతులైన విద్యార్థులు, అధ్యాపకులు లేదా సిబ్బంది నిరుత్సాహానికి గురవుతుంటారు. వారి కృషిని గుర్తించకపోవడం, అవకాశాలను ఇవ్వకపోవడం లేదా వారి విజయాలను చిన్నచూపు చూడడం సంస్థ అభివృద్ధికే ఆటంకం కలిగిస్తుంది. నాయకత్వం అంటే అధికారాన్ని ప్రదర్శించడం కాదు. ఇతరుల సామర్థ్యాన్ని వెలికితీయడం. ఒక మంచి నాయకుడు తనతో పనిచేసే ప్రతి ఒక్కరి ఎదుగుదలను చూసి ఆనందిస్తాడు. మంచి ఉపాధ్యాయుడు తన విద్యార్థి తనకంటే ఉన్నత స్థానానికి చేరుకోవాలని కోరుకుంటాడు. మంచి యాజమాన్యం సంస్థలో ప్రతిభను ప్రోత్సహించే వాతావరణాన్ని సృష్టిస్తుంది. చరిత్రను పరిశీలిస్తే ప్రపంచాన్ని మార్చిన అనేక మంది మొదట్లో విమర్శలను, నిర్లక్ష్యాన్ని, అవమానాలను ఎదుర్కొన్నారు. అయినప్పటికీ వారు విజయాన్ని సాధించారు. వారి విజయం ఇతరులు వారిని తక్కువగా అంచనా వేసినందువల్ల కాదు; తమ ప్రతిభపై నమ్మకం, కృషి, క్రమశిక్షణ, అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం వల్ల వచ్చింది. అందువల్ల "తక్కువగా అంచనా వేయడం"ను విజయానికి మూల కారణంగా ప్రచారం చేయడం కంటే "ప్రతిభను గుర్తించడం"ను సమాజం ప్రోత్సహించాలి.

విద్యార్థులకు కూడా ఒక సందేశం అవసరం. ఎవరైనా మీ సామర్థ్యాన్ని గుర్తించకపోతే నిరాశ చెందవద్దు. మీ కృషి, మీ జ్ఞానం, మీ ప్రవర్తనే మీకు గుర్తింపును తీసుకొస్తాయి. అదే సమయంలో సహచరుల విజయాన్ని చూసి అసూయపడకుండా అభినందించే సంస్కృతి కూడా పెరగాలి. విద్యాసంస్థల్లో అధ్యాపకుల మధ్య పరస్పర గౌరవం, పరిశోధనకు ప్రోత్సాహం, నూతన ఆలోచనలకు స్వాగతం, విద్యార్థి కేంద్రిత బోధన, పారదర్శక పరిపాలన వంటి విలువలు బలపడితేనే విద్య నాణ్యత పెరుగుతుంది. ఒకరి ప్రతిభ మరొకరికి ముప్పు కాదు; అది మొత్తం సంస్థకు బలం. ఇటీవలి కాలంలో విద్యా రంగంలో జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలు, గుర్తింపులు, పరిశోధన, ఆవిష్కరణలు, పరిశ్రమలతో అనుసంధానం, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలకు అధిక ప్రాధాన్యం లభిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రతి విద్యార్థిలోని సామర్థ్యాన్ని వెలికితీయగల విద్యాసంస్థలే భవిష్యత్తులో ముందంజలో నిలుస్తాయి. తల్లిదండ్రులు కూడా మార్కులకే పరిమితం కాకుండా పిల్లల ఆసక్తులు, నైపుణ్యాలు, విలువలను గుర్తించి ప్రోత్సహించాలి. సమాజం కూడా విజయాన్ని కేవలం పదవులు, జీతాలు, అవార్డులతో కాకుండా వ్యక్తిత్వం, సేవాభావం, నైతికతతో కొలవాలి. ఒక విద్యాసంస్థ గొప్పదనం దాని భవనాల్లో ఉండదు; అక్కడ పెరిగే మనుషుల్లో ఉంటుంది. ఒక గురువు గొప్పదనం ఆయన బోధించే పాఠాల్లో మాత్రమే కాదు; ఆయన వెలిగించే జీవితాల్లో ఉంటుంది. ఒక నాయకుడి గొప్పదనం తన విజయాల్లో కాదు; తనతో కలిసి ఎదిగిన వారి విజయాల్లో కనిపిస్తుంది. విద్య అనేది పోటీని మాత్రమే కాకుండా పరస్పర గౌరవాన్ని కూడా నేర్పాలి. అవకాశాలను పరిమితం చేయడం కాదు, విస్తరించాలి. ప్రతిభను అణచివేయడం కాదు, వెలుగులోకి తీసుకురావాలి. ఎందుకంటే ఒక విద్యార్థి ఎదుగుదల ఒక కుటుంబానికే కాదు, సమాజానికీ, దేశానికీ పెట్టుబడి.

**చివరగా ఒక విషయం గుర్తుంచుకోవాలి.**

మనల్ని ఎవరైనా తక్కువగా అంచనా వేయడం వల్ల మనం గొప్పవాళ్లం కాలేం. కానీ మనం ఇతరుల ప్రతిభను గౌరవించి, ప్రోత్సహించినప్పుడు మాత్రం మనం గొప్ప నాయకులమవుతాం. విద్యాసంస్థల అసలు విజయం అదే. ప్రతిభను తక్కువగా అంచనా వేయడం కాదు... ప్రతిభను గుర్తించి, పెంపొందించడం. అదే నిజమైన విద్య.

# జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలి

-10న రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ అధికారులకు వినతులు



కత్బుల్లాపూర్ , జూలై 08: ప్రజా జ్యోతి రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని కోరుతూ ఈనెల 10వ తేదీన "జర్నలిస్టుల వినతులు"అనే కార్యక్రమం చేపట్టనున్నట్టు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, తన్నీరు శ్రీనివాస్ లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఆర్టీసీ బస్ చార్జీల్లో 1/3 వంతు రాయితీ కల్పించినప్పటికి ఆర్టీసీ సంస్థ మాత్రం దాదాపు 50 శాతం చార్జీలు వసూలు చేస్తున్నారని, దీనివల్ల నిత్యం వార్తా సేకరణకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే జర్నలిస్టులకు భారమవుతుందని అన్నారు. ప్రభుత్వం చాలా ఏళ్ళుగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో 1/3 రాయితీ పై ప్రయాణ సదుపాయం అమలు చేస్తుందని, అయితే ఇటీవల కాలంలో టోల్ ఫీజు, సర్వీస్ చార్జి పేరుతో మూడోవంతు చార్జీలను 50 శాతానికి పెంచారని తెలిపారు. పేరుకే 1/3 చార్జీలని, కానీ 50% చార్జీలు వసూలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అనేక మంది జర్నలిస్టులు సరైన వేతనాలు లేకపోయినప్పటికి జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ ప్రభుత్వానికి, ప్రజలకు, ఆర్టీసీ సంస్థకు సేవలందిస్తున్నారని, అటువంటి జర్నలిస్టులు వార్తల సేకరణ కోసం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాల్సి వస్తుందని, ఫలితంగా ఆర్టీసీ ప్రయాణ చార్జీల భారం విపరీతంగా పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ...కొద్ది సంఖ్యలో ఉన్న జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించకపోవడం బాధాకరమని అన్నారు. జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడం వల్ల ప్రభుత్వానికి, ఆర్టీసీ సంస్థకు పెద్ద ఆర్థిక భారమేమీ పడదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు అన్ని అర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని వారు కోరారు.ఈ నెల 10వ తేదీన రాష్ట్ర రవాణా శాఖ మంత్రితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ అధికారులకు అనగా ఆర్టీసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, రీజినల్ మేనేజర్లు, డివిజనల్ మేనేజర్లు డిపో మేనేజర్లకు వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

# సిద్దాపూర్ లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం దుర్మార్గమైన చర్య.

సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ.

ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం.

మద్దతు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు రవీందర్ యాదవ్, కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, బాతుక దేవేందర్ యాదవ్, వంకాయల నారాయణ రెడ్డి, నరేందర్, రాజా వర ప్రసాద్,బిజెపి నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అందే బాబయ్య, బి ఎస్పీ నాయకులు దొడ్డి శ్రీనివాస్,ఇతర ప్రజా సంఘాల నాయకులు.

హాజరైన బిఆర్ఎస్, బిజెపి, బీఎస్పీ, ఇతర ప్రజాసంఘాల నాయకులు





**కొత్తూర్ జులై 08 (ప్రజా జ్యోతి)** పచ్చని పాడి పంటలతో విరజిల్లే సిద్ధాపూర్ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం దుర్మార్గమైన చర్య అని బి ఆర్ ఎస్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ అన్నారు. డంపింగ్ యార్డ్ ను వ్యతిరేకిస్తూ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాల నాయక ఆధ్వర్యంలో చేపట్టిన రౌండ్ టేబుల్ బిఆర్ఎస్, బిజెపి బీఎస్పీ, ఇతర ప్రజాసంఘాల నాయకులు హాజరై మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్ యార్డ్ అనుకూలంగా నిర్ణయం తీసుకున్న వెంటనే మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారి ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ వేసుకుని పోరాటానికి సిద్ధమయ్యామని చెప్పారు. కమిటీ ఏర్పడిన తర్వాత చలో కలెక్టరేట్, వంట వార్పు, సిద్దాపూర్ నడిబొడ్డున మీడియా సమావేశం, కార్యక్రమాలు చేశామని అన్నారు. తదుపరి డంపింగ్ యార్డ్ ప్రతిపాద స్థలాన్ని సందర్శించి అక్కడి ప్రజలకు అండగా ఉండి భరోసా కల్పించామని చెప్పారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడెందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వినతి పత్రం అందజేశామని పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపిన ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్ ఇతర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 2021లో ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఐటీ పరిశ్రమల ఏర్పాటు కోసం భూమిని సేకరించిందని చెప్పారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం జపాన్ కంపెనీ తో ఒప్పందం చేసుకొని ఫ్రీ యాప్ కాస్ట్ కింద ఏకో టౌన్షిప్ పేరిట దారాదత్తం చేసిందని విమర్శించారు. రోజుకు ఐదువేల లారీల చెత్త ఇక్కడికి వస్తుందని దానివల్ల 30 గ్రామాల ప్రజల జీవితాలు నాశనమైతాయని వాపోయారు. డంపింగ్ యార్డ్ ప్రభావిత గ్రామాలలో పర్యటించి ప్రజలను మేల్కొల్పుతామని అన్నారు. ప్రభుత్వం దిగి రాకపోతే ఆమరణ నిరాహార దీక్ష సైతం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డే బాలయ్య, ఎల్ హెచ్ పి ఎస్ షాద్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, బిచ్చ నాయక్, మోహన్ నాయక్, సంతోష్ నాయక్, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులతో నిరుపేదలకు భరోసా

- ఎమ్మెల్యే కాలే యాదయ్య
- 50 మందికి రూ.21.79 లక్షల చెక్కులు పంపిణీ





**చేవెళ్ల, జూలై 8(ప్రజా జ్యోతి):** నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఆపద్బాంధవంగా నిలుస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం చేవెళ్ల మండలం, మున్సిపాలిటీ పరిధికి చెందిన 50 మంది లబ్ధిదారులకు రూ.21.79 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఊరటనిస్తోందని చెప్పారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.

**వైఎస్సార్‌కు ఘన నివాళులు**

దివంగత మాజీ ముఖ్యమంత్రి, పేదల పెన్నిధి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా చేవెళ్లలో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రజాప్రతినిధులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ అమలు చేసిన సంక్షేమ పాలన నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సమతా వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, మున్సిపల్ అధ్యక్షుడు, మండల అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# రామ్‌నగర్, జే.జే.నగర్‌లో శాంతి రెడ్డి పర్యటన



**అల్వాల్, జూలై 8 ప్రజా జ్యోతి** అల్వాల్ సర్కిల్ పరిధిలోని రామ్‌నగర్, జే.జే.నగర్ ప్రాంతాల్లో మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పర్యటించి స్థానిక ప్రజలతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు అసంపూర్తిగా ఉన్న పార్కు అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాన్ని మార్చాలని, మూసుకుపోయిన మురుగునీటి కాలువలను శుభ్రం చేయాలని, ప్రమాదకరంగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించాలని ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను శాంతి శ్రీనివాస్ రెడ్డి క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. స్థానికులు తమ సమస్యలను స్వయంగా తెలుసుకుని స్పందించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# సమిష్టి సహకారంతోనే నులిపురుగుల నిర్మూలన

ఎంపీడీవో రాధారాణి

పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

ఈనెల 13, 20న రెండు రోజులు మాత్రల పంపిణీ

13,300 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు

**యాచారం, జులై 08 (ప్రజాజ్యోతి):** అందరూ సమిష్టి సహకారంతో నులిపురుగుల నిర్మూలనకు కృషి చేయాలని ఎంపీడీవో రాధారాణి, వైద్యాధికారులు చెప్పారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం వైద్యాధికారులు, ఇతర అధికారులతో ఎంపీడీవో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో, వైద్యాధికారులు మాట్లాడారు.



కడుపులో నులిపురుగులు ఉండడం వల్ల పిల్లలు పోషకాహార లోపంతో రక్తహీనత బారిన పడతారని అన్నారు. ఈనెల 13న, 20న నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఏడాది నుంచి 19 ఏళ్ల లోపు బాల బాలికలకు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు బడుల్లో, అంగన్వాడి కేంద్రాల్లో మాత్రలు వేయనున్నట్లు చెప్పారు. మొత్తం 13,300 మంది బాలబాలికలకు ఈ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా మాత్రలు వేయించాలని చెప్పారు. మండల వైద్యాధికారి రాజ్యలక్ష్మి, ఎంపీఓ శ్రీలత, డిప్యూటీ తహసిల్దార్ సాగర్, అంగన్వాడి సూపర్వైజర్లు, పీహెచ్సీ సూపర్వైజర్లు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటితో పేదింట ఆనందం

తోల్కట్టలో గృహప్రవేశానికి హాజరైన భీమ్ భరత్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వెల్లడి

**చేవెళ్ల, జూలై 8(ప్రజా జ్యోతి):**ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేన భీమ్ భరత్ అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం తోల్కట్ట గ్రామానికి చెందిన మంగలి లలిత--జంగయ్య దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో భీమ్ భరత్ పాల్గొని ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ.. పేద



కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. సొంతింటి కలను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, భీమ్ భరత్‌కు లలిత జంగయ్య దంపతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మానయ్య, వైస్ ప్రెసిడెంట్ మర్రి రవీందర్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ లేబర్ సెల్ (ఐఎన్‌టీయూసీ) ప్రధాన కార్యదర్శి భానూరి శివశంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలకృష్ణ రెడ్డి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు చాకలి శ్రీశైలం, ఉపసర్పంచ్ ఇనయత్, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ ను పరామర్శించిన కొడంగల్ మున్సిపల్ చైర్మన్



**కొడంగల్ జులై 8 ప్రజా జ్యోతి న్యూస్ :** బుధవారం నాడు దుద్యాల్ మండలం, కుదురుమల్ల గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ కాలు విరిగి అస్వస్థతతో బాధపడుతున్న సమాచారం తెలవడంతో కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ గుప్తా తన అనుచరులతో కలిసి శ్రీనివాస్ ను మరియు వారి కుటుంబాన్ని పరామర్శించి భరోసా కల్పించారు. కార్యక్రమంలో కుదురుమల్ల గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

# పివి పాఠశాలలో వనమహోత్సవం

పర్యావరణ పరిరక్షణకు విద్యార్థుల ప్రతిజ్ఞ

**మేడ్చల్, జూలై 08 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ పట్టణంలోని పాపారాయ విద్యానికేతన్ పాఠశాల ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ పాఠశాల విద్యార్థులు, ఏబీపీ హర్షిత్ బృందం ఉపాధ్యాయుల నేతృత్వంలో పట్టణ ప్రధాన వీధుల గుండా భారీ అవగాహన ర్యాలీ నిర్వహించి పర్యావరణ పరిరక్షణపై



ప్రజలకు అవగాహన కల్పించారు. "మొక్కలు నాటండి -- ప్రకృతిని కాపాడండి", "చెట్లను పెంచుదాం -- భవిష్యత్తును రక్షిద్దాం" అనే నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ర్యాలీ అనంతరం విద్యార్థులు మండల విద్యాధికారి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ శంకరయ్య విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి దానిని పెద్ద చెట్టుగా తీర్చిదిద్దాలని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.చెట్ల పెంపకం ద్వారా కాలుష్యాన్ని తగ్గించి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే ప్రకృతిపై ప్రేమ, పర్యావరణ పరిరక్షణపై బాధ్యత పెంపొందించడమే వనమహోత్సవ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రామేశ్వర్ రెడ్డి, నరసింహులు గౌడ్, భూపాల్ రెడ్డి , అకాడమిక్ ఇంచార్జ్ అనిత ప్రియ, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్,మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీ రహదారి భూ సేకరణకు రైతుల అంగీకారం

జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

పరిహారం అంగీకారం.. సమ్మతి పత్రాలు అందజేత

భూ సేకరణకు రైతుల సహకారం అభినందనీయం





**యాచారం, జులై 08 (ప్రజాజ్యోతి):** ఫ్యూచర్ సిటీకి అనుసంధానంగా నిర్మించనున్న రహదారికి మేడిపల్లికి చెందిన పలువురు రైతులు పరివారంపై అంగీకారం తెలుపుతూ సమ్మతి పత్రాలు అందజేసినట్లు అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి చెప్పారు. ఫ్యూచర్ సిటీకి నిర్మిస్తున్న రహదారిలో భూముల కోల్పోతున్న మేడిపల్లి రైతులతో అదనపు కలెక్టర్ బుధవారం కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు. ఫ్యూచర్ సిటీ అనుసంధాన రహదారి భూసేకరణకు పలువురు రైతులు తమ సమ్మతిని తెలిపారని చెప్పారు. భూములను కోల్పోతున్న రైతులకు భూసేకరణ ప్రక్రియలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిబంధనలు, పరిహారం చెల్లింపుతోపాటు రైతులకు కల్పించబడుతున్న ప్రయోజనాలను వివరించారు. రైతులతో చర్చలు సాలకూలంగా జరిగాయని ప్రభుత్వం ప్రకటించిన పరిహారంపై రైతులు అంగీకారం, సమ్మతి పత్రాలను అందజేసినట్లు చెప్పారు. భూసేకరణ ప్రక్రియను పరస్పర అవగాహనతో, పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు సహకరించిన రైతులను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో రెవెన్యూ, భూసేకరణ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**తలకొండపల్లి జూలై08 (ప్రజాజ్యోతి)** మానవత్వానికి ప్రతిరూపం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి అని తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.తలకొండపల్లి మండల కేంద్రంలోని



బస్టాండ్ ఆవరణం వద్ద బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు.అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...మహానీయతకు చిరునామా మానవత్వానికి ప్రతిరూపం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి అని వారు పేర్కొన్నారు.నిరుపేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చి "ఆరోగ్యశ్రీ" సేవలో తీసుకొచ్చారని ఆయన సేవలను కొనియాడారు.ప్రజలకి ఆశాకిరణమైన "108 అంబులెన్స్"సేవలను ప్రజల వద్దకు తీసుకువచ్చినట్లు వారు పేర్కొన్నారు.ఆకలితో అలమటించే కుటుంబాలకు అండగా నిలిచి"రూ.2 రూపాయలకే కిలో బియ్యం అందజేసి నిరుపేదలకు అండగా నిలిచినట్లు వారు తెలిపారు.ప్రజల కష్టాలను తన బాధగా మోసిన ప్రజా నాయకుడిగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయారని వారన్నారు.నిరుపేద హృదయాల్లో దేవుడిలా నిలిచిన మహోన్నత వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని తెలిపారు.రైతులకు ఉచిత విద్యుత్‌తో వ్యవసాయాన్ని,ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో విద్యార్థుల భవిష్యత్తును,గృహ పథకాలతో పేదల కలలను సాకారం చేసిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలిపారు.అనంతరం రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి జగ్గారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ,మైనారిటీ మండల అధ్యక్షులు ఆరిఫ్,టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు రసింహారెడ్డి ,చిత్తరంజన్,వెంకటయ్య, డేవిడ్,మల్లేష్,రాజేందర్,శ్రీను, పురుషోత్తం, సురేష్, కిరణ్,యాదయ్య,గణేష్ శేఖర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**మేడ్చల్, జూలై 08 (ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి సహాయనిది పేదల పాలిట వరమని ఎల్లంపేట మున్సిపాలిటీ పదవ వార్డు కౌన్సిలర్ నీరుగంటి శ్రీలత రమేష్ యాదవ్ అన్నారు. ఇటీవల 10వ వార్డుకు చెందిన రాజు అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందగా, ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుండి మంజూరైన రూ. 28 వేల చెక్కును బుధవారం స్థానిక మున్సిపాలిటీ పదవ వార్డు కౌన్సిలర్ శ్రీలత రమేష్ యాదవ్



లబ్ధిదారులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే మల్లారెడ్డి, స్థానిక కౌన్సిలర్ నీరుగంటి శ్రీలత రమేష్ యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అమరుల త్యాగాలు మరువలేనివి

జిఎంపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్

జిఎంపిఎస్ అమరుల యాదిలో స్ఫూర్తి యాత్ర

బూడిద మల్లయ్యకు నివాళులర్పించిన యాత్ర బృందం

**యాచారం, జులై 08 (ప్రజాజ్యోతి):** 30 ఏళ్ల జిఎంపిఎస్ ఉద్యమంలో భాగస్వాములైన అమరుల త్యాగాలు వెలకట్టలేనివని, మరువలేనివని జిఎంపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ చెప్పారు. దొడ్డి కొమరయ్య 80 వ వర్ధంతి సందర్భంగా జిఎంపిఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో



కొనసాగుతున్న అమరుల యాదిలో స్ఫూర్తి యాత్ర బృందం బుధవారం కొత్తపల్లికి చేరుకుంది. 30 ఏళ్లుగా సంఘంలో సేవలు అందించి అమరుడైన బూడిద మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం యాత్ర బృందం మల్లయ్య చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా కమిటీ సభ్యులుగా ఒగ్గు కళాకారుడిగా సంఘంలో సేవలందించారని కొనియాడారు. మల్లయ్య మరణం గొల్ల కురుమలకు తీరని లోటు అన్నారు. సొసైటీలకు రుణాలు ఇవ్వకపోవడంతో గొర్రెల పెంపకం దారులు పడే ఇబ్బందులను గుర్తించి చురుకుగా ఉద్యమాలెన్నో చేశారని కొనియాడారు. మల్లయ్య ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.
జిఎంపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్, రాష్ట్ర నాయకులు చల్ల మల్లయ్య, శ్యాంసుందర్, జిల్లా వృత్తి సంఘాల కన్వీనర్ గోరింకల నరసింహ, జిల్లా కార్యదర్శి అమీర్పేట్ మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు పెంటయ్య, సహాయ కార్యదర్శి బర్ల మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు అచన రమేష్, జిఎంపిఎస్ సీనియర్ నాయకులు బండ రాములు సొసైటీ అధ్యక్షులు కిష్టయ్య, బీరప్ప గుడి చైర్మన్ వెంకటేష్ ,రమేష్, ఉపసర్పంచ్ అనిత రమేష్, నరసింహ, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజానాట్యమండలి ముద్దుబిడ్డ మొహమ్మద్ నిస్సార్

ఆరవ వర్ధంతి వేడుకలు

**ఉప్పల్, జూలై 8,(ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రజానాట్యమండలి ముద్దుబిడ్డ మహమ్మద్ నిస్సార్ ఆరవ వర్ధంతి సందర్భంగా పీర్జాదిగూడలోని బస్ డిపో వద్ద తెలంగాణ ప్రజానాట్యమండలి మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యం లో ఘనంగా నివాళులర్పించారు ఈ



సందర్భంగా మేడ్చల్ జిల్లా తెలంగాణ ప్రజానాట్యమండలి కార్యదర్శి వెంకటాచారి మాట్లాడుతూ భౌతికంగా నిస్సార్ మనకు దూరమైన ఆయన రాసిన వేలాది పాటలు ప్రజలలో బతికే ఉన్నాయని తెలిపారు,మలిదశ తెలంగాణ ఉద్యమంలో,వీర తెలంగాణ రగిలే విప్లవాల కిల్లరా పండు వెన్నెలలోన వెన్నెలలోన. పేదలు వేసుకున్న గుడిసెల కోసం రండిరా మాయన్నో లెండిర కూలన్న.. ఇట్లాంటి పాటలు వేలాదిగా రాసి ప్రజల్లో ఉత్తేజాన్ని నింపిన నిస్సార్ కు జోహార్లు తెలిపారు ప్రజానాట్యమడలి అధ్యక్షురాలు ప్రమీల మాట్లాడుతూ శిక్షణా తరగతులలో అనేక పాటలు మాటలు ఆటలు నేర్పించిన నిసారన్నకు శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ సిపిఐ కార్యవర్గ సభ్యులు జంగిడి లక్ష్మి బీసీ సంఘం అధ్యక్షులు.బాపిరాజు,రమా తార,నరసమ్మ,ఇస్తారి సైదమ్మ సోమరాజు,అండాలు,సరిత భూతం ఐలయ్య,తదితరులు నిస్సార్ కు శ్రద్ధాంజలి ఘటించారు

# ఐటీ పార్క్ వచ్చి ఉంటే వేల మందికి ఉపాధి లభించేది

దంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ప్రజా సంఘాల వెంట నడవడానికి బీఆర్ఎస్ సిద్ధం

ప్రజల పక్షాన నిలబడేందుకు కేటీఆర్, హరీష్ రావు కూడా సిద్ధమే

సిద్ధాపూర్ భూముల విషయంలో ఏ కమిషన్‌తోనైనా విచారణ జరపండి.. బీఆర్ఎస్‌కు అభ్యంతరం లేదు

వ్యక్తిగత విమర్శలు కాదు... దంపింగ్ యార్డు సమస్యపై కలిసి ముందుకు వెళదాం

ఎల్హెచ్పిఎస్ రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్




**కొత్తూర్ జులై 08 (ప్రజా జ్యోతి)** షాద్‌నగర్ పట్టణంలో లంబాడా హక్కుల పోరాట సమితి అధ్యక్షులు రాంబాల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సిద్ధాపూర్ దంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వై రవీందర్ యాదవ్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిద్ధాపూర్ భూముల పరిహారం, భూ సేకరణ విషయంలో అవకతవకలు జరిగాయని అధికార, ప్రతిపక్ష నాయకులు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్న నేపథ్యంలో ప్రజల్లో ఉన్న అనుమానాలకు తెరపడాలంటే ఏ కమిషన్‌తోనైనా స్వతంత్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నిజాలు వెలుగులోకి రావాలని, తప్పు చేసిన వారు ఎవరైనా చట్టం ముందు బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. సిద్ధాపూర్ భూములపై అసత్య ప్రచారాలు, రాజకీయ ఆరోపణలతో ప్రజలను గందరగోళానికి గురి చేయడం కంటే వాస్తవాలను బయటపెట్టడమే ముఖ్యమన్నారు. విచారణకు బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా స్వాగతం పలుకుతుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగి ఉంటే సిద్ధాపూర్ ప్రాంతంలో ఐటీ పార్క్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసి వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ప్రణాళికలు అమలు అయ్యేవని గుర్తు చేశారు. సిద్ధాపూర్ దంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రజా ఉద్యమానికి బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఉంటుందని, ప్రజాసంఘాలు, రైతులు ఎవరైతే ఉద్యమం చేపడతారో వారి వెంట నడవడానికి పార్టీ సిద్ధంగా ఉందన్నారు. అవసరమైతే బీఆర్ఎస్ అగ్రనేతలు కే.టి. రామారావు మరియు టి. హరీష్ రావు కూడా సిద్ధాపూర్ రైతుల పక్షాన నిలబడతారని పేర్కొన్నారు. కొత్తూరు పరిసర ప్రాంతాల్లో కాలుష్య పరిశ్రమలు కాంగ్రెస్ పాలనలోనే, 2014కు ముందే ఏర్పాటయ్యాయని గుర్తు చేస్తూ, ఇప్పుడు ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టే దంపింగ్ యార్డ్‌ను బలవంతంగా తీసుకురావాలనే ప్రయత్నాలను ప్రజలు అంగీకరించరని వై రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు.

# రైతే రాజు అని మరోసారి రుజువు చేశాం

**మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్**

**మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్**

**శామీర్ పేట్, జూలై 08,(ప్రజాజ్యోతి** తెలంగాణ అన్నదాతల ఆర్థిక భరోసా కోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింలు యాదవ్, మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 6 రోజుల్లోనే సుమారు 68 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో బుధవారం మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోని ప్రధాన చౌరస్తాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 6 రోజుల వ్యవధిలోనే సుమారు 68 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో సుమారు 7 వేల 49 కోట్లను రైతు బ్యాంక్ ఖాతాలో నేరుగా జమ చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రికార్డ్ సృష్టించారని అన్నారు. రైతును ధైర్యంగా సాగు మడిలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.తమ పాలనలో రైతే రాజు అనే నినాదాన్ని మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్ లు పాపి రెడ్డి, గోవర్ధన్ రెడ్డి,మల్లేష్ యాదవ్, నాయకులు మంద శ్రీనివాస్ రెడ్డి,కటికెల వైద్యనాథ్, బాలకృష్ణ, ఆంజనేయులు, ఆకుల నాగేష్, తిరుపతి రెడ్డి, బొగ్గుల వెంకటేష్, శిల్పా యాదగిరి,



కొమ్ము లక్ష్మణ్, రాజేంద్ర ప్రసాద్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, పాండు, నర్సింగ్ రావు, ఇర్రి రవీందర్ రెడ్డి,గడ్డం రమేష్, బండి జగన్నాథం, బాలకృష్ణ చారి, పెద్దిరెడ్డి వెంకటరెడ్డి, గుర్రం బస్వారెడ్డి, నల్ల ప్రభాకర్ రెడ్డి, తుంకి వెంకటేష్, కటికల వైద్యనాథ్,బండి రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాథేచ్ఛగాఎర్రమట్టి తరలింపు

**కొండలను పిండి చేస్తున్న వైనం**

**ప్రభుత్వ భూముల్లో అక్రమ తవ్వకాలు**

**అనుమతులు లేకుండా హైవే రోడ్లకు మట్టి తరలింపు**

**ప్రభుత్వ ఆదాయానికి గండి**

**చోద్యం చూస్తున్న స్థానిక అధికారులు**

**రాజకీయ అండదండలతో అక్రమ దందా?**

**స్థానిక నాయకులు ఆరోపణలు**









**బషీరాబాద్ జులై 8 ప్రజా జ్యోతి** యథేచ్ఛగా సాగుతున్న ఎర్రమ్మట్టి తరలింపు కొండలను పిండి చేస్తున్న వైనం ప్రభుత్వ భూములు అక్రమంగా తవ్వకాలు ఎటువంటి అనుమతులు లేకుండా మైల్వార్ టు లక్ష్మీనారాయణపూర్ హైవే రోడ్లకు మట్టి తరలింపు ప్రభుత్వ ఆదాయానికి ఎటువంటి డిడిలు చెల్లించకుండా స్థానికంగా ఉన్న రాజకీయ నాయకుల అండదండలతో చోద్యం చూస్తున్న స్థానిక అధికారులు ఇట్టి ఎర్ర మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని స్థానికుల ఆరోపిస్తున్నారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం నవల్గా గ్రామంలో శివరిలో నుంచి ఎర్రమట్టి అక్రమ తరలింపు యథేచ్ఛగా కొనసాగుతున్నట్లు స్థానికలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూములు కొండ ప్రాంతాలలో ఎలాంటి అనుమతులు లేకుండానే భారీగా తవ్వకాలు నిర్వహిస్తున్నట్లు హిటాచీలు జెసిపిలు టిప్పర్లో ద్వారా ఎర్రమట్టిని తరలిస్తున్నారని చెబుతున్నారు. రోజురోజుకు కొండలను పిండి చేస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రధాన దారులపై బహిరంగంగానే మట్టి రవాణా జరుగుతున్నప్పటికీ తనిఖీలు నిర్వహించకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పలువురు రాజకీయ నాయకుల అండదండలతో ఈఅక్రమ వ్యవహారం సాగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అడ్డుకునేందుకు ప్రయత్నించే వారికి ఎంతో కొంత ఇచ్చి నోరు ముయిస్తున్నారని విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆదానికి గండి కొడుతున్న ఈ అక్రమ తవ్వకలపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే దృష్టి సారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇట్టి విషయంపై బషీరాబాద్ తాసిల్దార్ కు విచారణ అడగాగా ఎటువంటి అనుమతులు లేవని తెలపడం జరిగింది.

# ఎస్ఐఆర్ గడువు పొడిగించాలి: ఆర్డీఓకు సీపీఎం వినతి

**పరిగి, జూలై 08 (ప్రజాజ్యోతి):** పరిగి నియోజకవర్గంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ఓటర్ల ఎన్యూమరేషన్ ప్రక్రియ గడువును ఆగస్టు 30 వరకు పొడిగించాలని కోరుతూ సీపీఐ(ఎం) వికారాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వాసుచంద్ర కి మెమోరాండం అందజేశారు. పరిగి తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ వాసుచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఐఆర్ సమీక్ష సమావేశంలో ఈ మెమోరాండంను అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య మాట్లాడుతూ పరిగి నియోజకవర్గంలోని పరిగి, దోమ, పూడూర్, కుల్కచర్ల, గండీడ్ మండలాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహన లేదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు కొనసాగుతున్నందున ప్రజలు తమ వివరాల నమోదు ప్రక్రియలో పూర్తిగా పాల్గొనేందుకు మరింత సమయం





అవసరమన్నారు. ఇప్పటికీ అనేక గ్రామాల్లో ఓటర్లకు ఫారాలు అందకపోవడం, ఫారాల నింపడం, అవసరమైన వివరాలు సమర్పించడం వంటి అంశాలపై ప్రజల్లో అనేక సందేహాలు ఉన్నాయని తెలిపారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగించకుండా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని కోరారు. 2002లో నిర్వహించిన ఇంటెన్సివ్ ఓటర్ల జాబితా సవరణ అనంతరం చాలా కాలం గడిచిందని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలకు సరైన అవగాహన కల్పించి, తగిన సమయం ఇవ్వడం అవసరమని అన్నారు. కావున ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ గడువును 2026 ఆగస్టు 30 వరకు పొడిగించాలని, గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, బిఎల??వోల ద్వారా ఇంటింటికీ వెళ్లి అర్హులైన ఓటర్ల వివరాలు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని మెమోరాండంలో కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు, ఎండీ హబీబ్ పాల్గొన్నారు.

# అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ

**సమావేశంలో పాల్గొన్న వికారాబాద్ నారాయణపేట జిల్లా కలెక్టర్లు**

**కొడంగల్ జులై 8 ప్రజా జ్యోతి న్యూస్ :** భివృద్ధి పనులను నిర్లక్షం వహించకుండా పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్ తెలిపారు. బుధవారం కడ కార్యాలయంలో అభివృద్ధి పనుల పురోగతిపై వికారాబాద్, నారాయణ పేట జిల్లా కలెక్టర్ లు దీపక్ తివారీ, ప్రియాంక లతో కలిసి ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్ ఇడబ్ల్యూఐడిసి, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, పబ్లిక్ హెల్త్, టీజీఎంఐడిసి, ఇరిగేషన్ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులపై సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కొడంగల్ నియోజక వర్గంలో విద్యాభివృద్ధికి ప్రాధాన్యత కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఎడ్యుకేషన్ హబ్ గా ప్రకటించి వివిధ అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. అభివృద్ధి పనులను చేపట్టడంలో నిర్లక్ష్యం వహించకుండా పనులను వేగవంతం చేయాలని ఆయన అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఎడ్యుకేషన్ హబ్ లో పనులు వేగవంతం చేసేందుకు మానవ వనరుల సామర్థ్యాన్ని పెంచుకొని రెండు షిఫ్టులుగా పనులు చేపట్టాలని సూచించారు. అభివృద్ధి పనుల పురోగతిని అధికారులు వారానికి ఒకసారి క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాలని ఆయన సూచించారు.

ఇప్పటికి మంజూరైన ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ భవనాలు, రోడ్ల పనులను నాణ్యతతో పూర్తి చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ అధికారులను ఆదేశించారు. ఇంకా ఏవైనా



రోడ్లు అవసరం అనుకుంటే ప్రతిపాదనలు సమర్పించాలని ఆయన తెలిపారు. రోడ్లు, భవన నిర్మాల్లో నాణ్యత లోపిస్తే సంబంధిత అధికారులదే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన తెలిపారు. పనుల్లో నిర్లక్ష్యం వహించకూడదని ఆయన తెలిపారు.మున్సిపల్ పరిధిలో పనులు చేపట్టే క్రమంలో ముందస్తుగానే అన్ని సమకూర్చుకొని, ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా పనులను చేపట్టాలని ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో అసిస్టెంట్ ట్రైని కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, జడ్పీ సిఇఒ సుధీర్, వివిధ ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# వరి సాగు విస్తరణ మరియు విత్తనాల విక్రయాలపై వ్యాపార డీలర్లకు అవగాహన సదస్సు కల్పించిన వ్యవసాయ శాఖ అధికారులు







**కొడంగల్, జూలై 08 ప్రజా జ్యోతి న్యూస్ :** వానాకాలం--2026 సీజన్‌లో ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఏడు సన్న వరి రకాల సాగు విస్తరణ మరియు ఓ ఎల్ ఎం ఎస్ సీడ్స్ (సాథీ సీడ్స్ )పోర్టల్‌లో రైతువారీ విత్తనాల విక్రయాల నమోదుపై ఇన్‌పుట్ డీలర్లకు అవగాహన కల్పించేందుకు కొడంగల్ డివిజన్ పరిధిలోని ఇన్‌పుట్ డీలర్ల సమావేశం బుధవారం ఉదయం 11.00 గంటలకు కోడంగల్ మండలము పర్సాపూర్ రైతు వేదికలో నిర్వహించడం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా కొడంగల్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ డి ఏ బి. వెంకటేశం మాట్లాడుతూ, ప్రభుత్వం సూచించిన ఏడు ప్రాధాన్య సన్న వరి రకాలను రైతులకు విస్తృతంగా ప్రోత్సహించాలని ఇన్‌పుట్ డీలర్లకు సూచించారు. ఆయా రకాల విత్తనాల విక్రయాల వివరాలను ఓ ఎల్ ఎం ఎస్ సీడ్స్ పోర్టల్‌లో రైతువారీగా, ఖచ్చితంగా మరియు సకాలంలో నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి విక్రయాన్ని నమోదు చేయడం ద్వారా సన్న వరి రకాల ప్రోత్సాహానికి సహకరించాలని కోరారు. సమావేశంలో కొడంగల్ మండల వ్యవసాయ అధికారి శ్రీమతి ఎన్. శ్రీలత, దౌల్తాబాద్ మండల వ్యవసాయ అధికారి శ్రీమతి జి. తులసి , మరియు కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట్ , దుద్యాల్ మండలాల ఇన్‌పుట్ డీలర్లు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# బిఎల్ఓ లకు సహకరించాలి

**డాక్టర్ మెతుకు ఆనంద్ పిలుపు**



**వికారాబాద్ జులై 8(ప్రజా జ్యోతి):** మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ బుధవారం వికారాబాద్ పట్టణంలోని పలు పోలింగ్ బూత్‌లలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నియమించిన బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఎ లు), ప్రభుత్వం నియమించిన బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ ఓ లు) కలిసి ఎన్యుమరేషన్ ఫారాలను ఎలా నింపుతున్నారో ఆయన తెలుసుకున్నారు. ప్రజలకు ఇప్పటికీ ఈ ప్రక్రియపై పూర్తి అవగాహన లేకపోవడం గమనించామని, దీనిపై ప్రజలకు సరైన సమాచారం అందించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. అలాగే, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తమ కుటుంబ సభ్యుల ఫారాలను ముందుగానే సంబంధిత బి ఎల్ ఓ లకు సమర్పించాలని సూచించారు. ఫారాలు తప్పుగా నింపుకొని వచ్చిన కొంతమంది ప్రజలకు ఆయన స్వయంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బి ఎల్ ఓ లతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# వికారాబాద్‌లో భారీ పోలీస్ తనిఖీలు

**నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు**

**డి.ఎస్.పి అంజయ్య**



**వికారాబాద్ ప్రతినిధి, జూలై 08( ప్రజా జ్యోతి):** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణపై దృష్టి సారిస్తూ, వికారాబాద్ పోలీసులు ప్రత్యేక నిఘా చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఆదేశాల మేరకు వికారాబాద్ సబ్‌డివిజన్ పరిధిలో విస్తృతంగా క్రైమ్ ప్రివెన్షన్ చెకింగ్‌లు నిర్వహించారు. డీఎస్పీ అంజయ్య ప్రత్యక్ష పర్యవేక్షణలో, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ స్థాయిలో తనిఖీలు ఏరియా డామినేషన్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్హెచ్ఓ రఘు కుమార్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ సిబ్బందితో పాటు క్విక్ రెస్పాన్స్ టీమ్ (క్యూఆర్టి) సిబ్బంది పాల్గొన్నారు. పోలీసులు ప్రయాణికుల రాకపోకలను గమనిస్తూ అనుమానాస్పద వ్యక్తులు, వారి సామగ్రిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా సమస్యాత్మక కాలనీలు, ఐసోలేటెడ్ ప్రాంతాల్లో విస్తృత సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ అంజయ్య మాట్లాడుతూ, పట్టణం , గ్రామీణ ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి కలిగి ఉండటం, అక్రమ రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# బీఎల్‌వోల నిరసనతో కంటోన్మెంట్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియకు తాత్కాలిక బ్రేక్

పెండింగ్ జీతభత్యాలు విడుదల చేయాలని డిమాండ్ -- 232 మంది సిబ్బంది విధుల బహిష్కరణ



**బోయిన్ పల్లి, జూలై 8.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ వ్యాప్తంగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియకు బుధవారం తాత్కాలికంగా అంతరాయం ఏర్పడింది. ఎస్ఐఆర్ విధులు నిర్వహిస్తున్న బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్‌వోలు), ఆశా వర్కర్లు, ఆర్పీలు తమకు పెండింగ్‌లో ఉన్న జీతభత్యాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కంటోన్మెంట్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు.ఎస్ఐఆర్ విధుల్లో పాల్గొంటున్న సుమారు 232 మంది సిబ్బంది విధులను బహిష్కరించి ఆందోళనకు దిగారు. 2023 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు తమకు రావాల్సిన జీతభత్యాలు చెల్లించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బకాయిలు చెల్లించే వరకు ఎస్ఐఆర్ విధుల్లో పాల్గొనబోమని స్పష్టం చేశారు.ఎస్ఐఆర్ నిర్వహణకు అవసరమైన మెటీరియల్‌ను అధికారులు అందించలేదని, వ్యక్తిగత మొబైల్ ఫోన్లను ఉపయోగించి విధులు నిర్వహించాల్సి వస్తోందని సిబ్బంది తెలిపారు. వ్యక్తిగత ఫోన్ నంబర్లకు రాత్రి వేళల్లో కూడా కాల్స్ రావడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ముఖ్యంగా మహిళా బీఎల్‌వోలు ఆవేదన వ్యక్తం చేశారు.గత మూడు సంవత్సరాలుగా జరిగిన ప్రతి ఎన్నికలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించినప్పటికీ, తమ జీతభత్యాలను పెండింగ్‌లో ఉంచడం అన్యాయమని వారు ఆరోపించారు.కంటోన్మెంట్ సీఈఓ తక్షణమే జోక్యం చేసుకుని పెండింగ్ జీతభత్యాలను విడుదల చేయడంతో పాటు విధుల నిర్వహణకు అవసరమైన కనీస వసతులు కల్పించాలని సిబ్బంది డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు ఎస్ఐఆర్ విధులను బహిష్కరిస్తూనే ఉంటామని వారు స్పష్టం చేశారు.

# యూట్యూబ్ చూసి వైన్ తయారీ..వృద్ధుడి గుట్టురట్టు చేసిన ఎక్సైజ్ అధికారులు



**హైదరాబాద్ జులై 8 ( ప్రజా జ్యోతి ) :**యూట్యూబ్‌లో చూసి వైన్ తయారీ నేర్చుకుని, ఎక్సైజ్ శాఖ నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుపుతున్న ఒక వృద్ధుడి గుట్టును మల్కాజ్‌గిరి డీటీఎఫ్ (డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్) అధికారులు రట్టు చేశారు.ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా తయారు చేసిన వైన్‌ను 750 ఎంఎల్ బాటిల్ చొప్పున రూ. 300 లకు నేరేడ్‌మెట్, సికింద్రాబాద్, కాప్రా పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడయ్యింది. ఈ దాడిలో అధికారులు మొత్తం 377.7 లీటర్ల వైన్‌ను, 502 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఈ వైన్ విలువ సుమారు రూ. 1.50 లక్షల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు.ప్రభుత్వ ఎక్సైజ్ శాఖ ఆదాయానికి గండికొడుతూ అక్రమంగా వైన్ విక్రయిస్తున్న ఈ వ్యవహారాన్ని ఛేదించిన డీటీఎఫ్ టీమ్‌ను మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ ప్రణవి, ఈఎస్ బి. హన్మంతరావు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పట్టుకున్న వైన్‌ను, నిందితుడిని తదుపరి చర్యల నిమిత్తం కాప్రా ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.

# కన్వెన్షన్ హాల్‌లో చోరీ యత్నం.. సినీ ఫక్కీలో దుండగుల పరారీ

వెంబడించిన యజమానిపై ఆటోతో ఢీకొట్టే ప్రయత్నం

మల్కాపూర్‌లో వాహనం వదిలేసి పరార్

**చేవెళ్ల, జూలై 8(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం అల్లావాడ గ్రామంలోని శ్లోక కన్వెన్షన్ హాల్‌లో బుధవారం తెల్లవారుజామున చోరీ యత్నం జరిగింది. సమాచారం అందుకున్న యజమాని అక్కడికి చేరుకోవడంతో దుండగులు మూటకట్టిన సామగ్రిని అక్కడే వదిలేసి ఆటోలో పరారయ్యారు. అనంతరం వారిని వెంబడించిన బాధితులపై ఆటోను ఢీకొట్టే ప్రయత్నం చేసినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పామేన గ్రామానికి చెందిన కావలి రామస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం 4.53 గంటలకు కన్వెన్షన్ హాల్‌లో దొంగలు ప్రవేశించినట్లు డ్రైవర్ నాగరాజు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. వెంటనే తన సోదరుడు శ్రీనివాస్‌తో కలిసి హాల్‌కు చేరుకోగా, నంబర్ ప్లేట్ లేని ఆటోలో వచ్చిన ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు టీవీ, బెడ్‌షీట్లు, స్పీకర్లు, సీసీ కెమెరాలు, డీవీఆర్, ఇన్వర్టర్‌తో పాటు ఇతర విలువైన వస్తువులను మూటకట్టి తరలించేందుకు సిద్ధమయ్యారు. బాధితులను గమనించిన దుండగులు సామగ్రిని అక్కడే వదిలి ఆటోలో పారిపోయారు. వారిని కారులో వెంబడించగా, దుండగులు ఆటోను కారుపైకి మళ్లించి ఢీకొట్టే ప్రయత్నం చేశారు. అనంతరం మల్కాపూర్ వైపు వెళ్లగా, సమాచారం అందుకున్న రామస్వామి బంధువు నాని, అతని స్నేహితులు ఆటోను అడ్డుకునే ప్రయత్నం చేశారు. వారిపైకి కూడా ఆటోను నడిపి తప్పించుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. గాలింపు చేపట్టిన బాధితులు, పోలీసులు మల్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఆటోను గుర్తించారు. అయితే అప్పటికే దుండగులు ఆటోను వదిలేసి పరారయ్యారు. ఆటోలో ఇనుప రాడ్లు, ఇతర ప్రమాదకర పనిముట్లతో పాటు ఇతర ప్రాంతాల నుంచి దొంగిలించినట్లు అనుమానిస్తున్న కొన్ని వస్తువులు లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ తెలిపారు.

# ఘనంగా మాజీ సియం రాజశేఖరరెడ్డి జయంతి వేడుక

నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు జులై 8 ప్రజా జ్యోతి :-** తాండూర్ పట్టణ శివరులోని రాజీవ్--ఇందిరమ్మ కాలనీలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి గివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దివంగత నేత వైఎస్సార్ కు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతిగా పంటలు పెట్టుబడి కోసం ఎకరానికి 12, రైతు భరోసా నిధులను విడుదల చేయడంలో భాగంగా మొదటి విడుదగా రైతు ఖాతాల్లో రైతు భరోసా పథకం కింద ఎకరాకు రూ.6 వేల చొప్పున పంట పెట్టుబడి సాయం జమ చేయడం జరిగిందన్నారు. దీంతో రైతుల పక్షపాతిగా ముందుకు వెళుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం శుభసూచకం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధారాసింగ్, మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగరాజు,కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు,వార్డు ఇన్‌చార్జులు, పలువురు సీనియర్ నాయకులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ చేరిక

పార్టీ కండువా వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూరు జులై 8 ప్రజా జ్యోతి :-** తాండూర్ మున్సిపల్ పరిధిలోని ఇంద్రనగర్‌కు చెందిన షేక్ ఖాసీం అలీ, షేక్ పాషాతో పాటు పలువురు స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీని వీడి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త,పాత అనే తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీలో ఉన్న కార్యకర్తలు అంతా కూడా ఒక్క కుటుంబ సభ్యుల మాదిరిగా సమిష్టి నిర్ణయాలతో ముందుకు సాగుతూ పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అలాగే మరోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధారాసింగ్, మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ నర్సిములు,పట్టణ అధ్యక్షులు నాగరాజుతో పాటు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు, పలువురు సీనియర్ నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.ం

# పేదవారికి అదృష్టం వరించదు

-డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అన్యాయం

-తాడిపత్రి నివాసమే శాశ్వతం

-అర్హులకు న్యాయం చేయాలి

-మద్దతుగా నిలిచిన ప్రజాసంఘాలు



**తాండూరు జులై 8 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణ శివరులో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో పేదలకు అన్యాయం జరిగిందని సిపిఎం ప్రజాసంకల్ప నాయకులు మండిపడ్డారు.? పేదలకు ఎప్పుడు కూడా అదృష్టం వరించదని దురదృష్టం వెంటాడుతుందనే దానికి బుర్రకథ లక్ష్మి కుటుంబమే నిదర్శనమని పేర్కొన్నారు. నిజమైన ఆరులకు ప్రభుత్వం పంపిణీ చేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపులవ్ అర్హులకూడా కన్నీళ్లు మిగిల్చి అనర్హులకు ఇళ్ల కేటాయింపు చేసారని ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో అక్రమాలు చొరబడి అర్హులకు రాకుండా చేశారని ప్రజా సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ఎన్నో దశాబ్దాలుగా సొంత ఇంటి కళ నిజమవుతుందని ఎదురుచూస్తున్న బుర్రకథ లక్ష్మి వంటి నిరుపేదలకు అన్యాయం జరిగిందన్నారు. ? నిజమైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజురు చేయాలని పారదర్శకంగా సర్వే నిర్వహించి అర్హులకు ప్రభుత్వం ద్వారా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కే. చంద్రయ్య,కే ఎన్ పి ఎస్ నాయకులు గుమ్మడి రత్నం, టీఎస్ ఎంహెచ్పిఎస్ తాండూర్ నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ సాధిఖ్, దివిటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలా వ్యవస్థలో ఆరోగ్య ఉపకేంద్రం

తలపై పెచ్చులు పడితే ప్రాణాపాయం అధికారులు ప్రజా ప్రతినిదుల నిర్లక్ష్యంపై స్థానికులుఆందోళన వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి





**బషీరాబాద్ జూలై 8 ప్రజాజ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని ఎక్మాయి గ్రామంలో ఓఆరోగ్య ఉపకేంద్రం శిథిలావ్యవస్థకు చేరడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవనం పై కప్పు దెబ్బతిని పెచ్చులు ఉడుపడితే పరిస్థితులు నెలకొనడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఈ ఆరోగ్య కేంద్రానికి చిన్నారులకు పోలియో చుక్కలు టీకలు వేయించేందుకు తల్లిదండ్రులు తరచూ వస్తుంటారు.భవనం శిథిలావస్థలో ఉండటం ప్రమాద కారకంగా మారిందని స్థానికులు చెబుతున్నారు.బవనం పరిస్థితి గూరించి పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లానా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు ప్రమాదం జరగకముందే స్పందించిభవన మరమ్మతులు చేపట్టాలని ప్రత్యామ్నాయ భవనంలో వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# చిగురాల్‌పల్లిలో భూ రీ-సర్వేకు శ్రీకారం..

భూముల వివాదాలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం -- ఆర్డీఓ వాసు చంద్ర



**పరిగి, జూలై 08 (ప్రజాజ్యోతి):** పరిగి మండలంలోని చిగురాల్‌పల్లి గ్రామంలో భూభారతి కార్యక్రమంలో భాగంగా భూ రీ-సర్వే కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వికారాబాద్ డివిజన్ రెవెన్యూ డివిజనల్ అధికారి వాసు చంద్ర మాట్లాడుతూ, నిజాంల పాలన కాలంలో 1940-50 మధ్య జరిగిన భూ సర్వే తర్వాత ఇప్పటి వరకు సమగ్ర సర్వే నిర్వహించలేదని తెలిపారు. దీంతో భూ హద్దులు, యాజమాన్యాలకు సంబంధించిన వివాదాలు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలకు చెక్ పెట్టే లక్ష్యంతో రీ-సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. భూభారతి కార్యక్రమంలో భాగంగా గ్రామ కంఠం, వ్యవసాయ భూములు, ఇంటి స్థలాలు తదితర భూములన్నింటినీ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సర్వే చేసి హద్దులు ఖరారు చేస్తామని వెల్లడించారు. ఈ ప్రక్రియలో రైతులు, గ్రామ ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆయేషా బేగం, పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ మధుసూదన్, తహసీల్దార్ వెంకటేశ్వరి, డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్, జీపీఓ శ్రీనివాస్, రైతులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లందరూ ఎస్ ఐ ఆర్ ను సద్వినియోగం చేసుకోండి



**కొడంగల్ జులై 8 ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)ను ఓటర్లందరూ సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ నాయకులు వా. వీ. గౌసన్ అన్నారు. బుధవారం కొడంగల్ పట్టణంలోని 244 బూత్ లో బీఎల్వో ఆనందమ్మ, బీఎల్ఏ సిరాజుద్దీన్ తో కలిసి ఎన్యూమరేషన్ ఫారాలు అందించారు. అర్హులైన వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు. పేరు, వయస్సు, చిరునామా, ఇతర వివరాలు తప్పు ఉంటే ఎస్ఐఆర్లో సరి చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఇంటికి వచ్చే బీఎల్ వోలు అడిగిన వివరాలు స్పష్టంగా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు వా.దీ.గుల్షన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణ పై రాజకీయ పార్టీలతో ఆర్డీఓ సమావేశం



**పరిగి, జూలై 08:** 54-పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్ఓ), రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) వాసు చంద్ర బుధవారం సమావేశం నిర్వహించారు.ప్రస్తుతం కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణ కార్యక్రమం పురోగతిని సమీక్షించిన ఆయన, గణన పత్రాల పంపిణీ, సేకరణ అలాగే డిజిటలైజేషన్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని అన్నారు. ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన గణన పత్రాలను సకాలంలో డిజిటలైజేషన్ చేయడంతో పాటు, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాల శుద్ధి ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు చురుకుగా పాల్గొని సూచనలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్ వెంకటేశ్వరి, డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్, ఎన్నికల శాఖ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధుల విడుదల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి మరియు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి చిత్రపటాలకు పాలాభిషేకం.



**కొడంగల్ జూలై 8 ప్రజా జ్యోతి న్యూస్** రైతు సంక్షేమమే లక్ష్యంగా దాదాపు 70 లక్షల మందికి పైగా రైతుల ఖాతాల్లో సుమారు రూ.8 వేల కోట్లను జమ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గార్లకు వికారాబాద్ డీసీసీ అధ్యక్షులు శ్రీ జాదవ్ ధారసింగ్ నాయక్ ఆధ్వర్యంలో కొడంగల్ పట్టణంలో సీఎం రేవంత్ రెడ్డి గారి నివాసంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, కోడంగల్ మున్సిపల్ ఛైర్మన్ నందారం ప్రశాంత్, మండల అధ్యక్షులు సంజీవ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్ వెంకట్ రావు, నర్సింలు గౌడ్ , శేఖర్, నయీమ్, సర్ కన్వీనర్ మల్లేష్ యాదవ్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇల్లు నిర్మిస్తున్న అంశంపై విచారణ సక్రమంగా చేపట్టాలి

గ్రామంలోనే పరిశీలన- ఎంపీడీవో కార్యాలయంలో విచారణ
గ్రామపంచాయతీ నుంచి మూడు నోటీసులు జారీచేసిన చర్యలు ఎక్కడ?
పత్రాలు ఉర్దూలో ఉన్నాయి పరిశీలన తర్వాత విచారణ
గ్రామంలో గ్రామస్తుల మధ్య విచారణ చేపట్టాలి
బాధితుడు అవుసుల సురేష్ ఆరోపణ





**బషీరాబాద్ జూలై 8 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామంలో అక్రమంగా ఇల్లు నిర్మిస్తున్న అంశంపై సక్రమంగా విచారణ చేపట్టి న్యాయం చేయాలని బాధితులు అవుసుల సురేష్ కోరారు దబాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఇంటి నెంబర్ 3-47, 1964లో మా తండ్రి అవుసుల రామచందర్ పేరు మీద ఉంది ఈ స్థలం మాది,ఆ స్థలాన్ని మా గ్రామానికి చెందిన సికిందర్ ఖాన్ అక్రమించుకొని ఇల్లు నిర్మించుకోవడం జరుగుతుంది ఇట్టి విషయంపై డిపిఓకు, ప్రజావాణిలో కలెక్టర్ కు, ఎంపీడీవోకు, ఫిర్యాదు చేయడం జరిగింది, గ్రామపంచాయతీ నుంచి స్థలం అక్రమించిన వారికి మూడు నోటీసులు ఇవ్వడం అయినది,7వ తారీఖున ఎంపీడీవో వివాద స్థలం ఇంటి నిర్మాణంపై విచారణ చేపట్టడం జరిగింది. ఈ విచారణ గ్రామపంచాయతీ మైల్వార్ గ్రామంలో విచారణ చేపట్టాలి ఎంపీడీవో కార్యాలయంలో విచారణ చేపట్టారు కానీ ఎంపీడీవో కార్యాలయంలో బాధితులం లేకుండా సెక్రెటరీ ద్వారా విచారణ చేపట్టారు. మేము ఫిర్యాదు చేసిన పత్రాల్లో ఇంగ్లీష్ టైపింగ్, ఉర్దూ టైపింగ్ పత్రాలు ఇవ్వడం జరిగింది ఫిర్యాదు చేసిన పత్రాల్లో ఉర్దూ పత్రాలు ఉన్నాయని పరిశీలించిన తర్వాత చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో అన్నారు. మైల్వర్ గ్రామంలో విచారణ చేపట్టిన మరుసటి రోజు సికిందర్ ఖాన్ తండ్రి ఆజం ఖాన్ పేరు మీద నోటీసులు అంటించడం జరిగింది నోటీసులు అందించిన తేదీ నుంచి 15 రోజుల్లోపల గ్రామపంచాయతీ కార్యాలయంలో పత్రులను చూయించాలి లేనియెడల ఉంటే నోటి స్పైన రాసిన వారిపైనే గృహ నిర్మాణ అనుమతులు ఇవ్వబడునని నోటీస్ బోర్డ్ అంటించడం జరిగింది. 1969 లో సికిందర్ ఖాన్ పేరుమీద ఖాలీ స్థలం నక్ష తయారు చేసుకున్నారని సురేష్ ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణం పై నిష్పక్షంగా విచారణ నిర్వహించి వాస్తవాలు వెలికి తీసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరారు.

# దళితులకు 60 గజాల ఇంటి స్థలాలు ఇచ్చే వరకు పోరాటం కొనసాగుతుంది

పూల మార్కెట్ పేరుతో పట్టాలను లాక్కోవడం దుర్మార్గం కాడారం వినయ్ కుమార్
19 ఏళ్లుగా న్యాయం కోసం ఎదురుచూస్తున్న పేదలకు వెంటనే పట్టాలు ఇవ్వాలి

**మొయినాబాద్ :జూలై 8( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ హిమాయత్‌నగర్‌లో 60 గజాల ఇంటి స్థలాల కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం 13వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా హిమాయత్‌నగర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షలకు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ( ఏ ఐ ఏ వై ఎస్) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. సభాధ్యక్షులు కట్టమీద శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2007లో దళిత పేదలకు మంజూరైన 60 గజాల ఇంటి స్థలాల పట్టాలు ఇప్పటికీ అందించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. పూల మార్కెట్ పేరుతో పేదలకు కేటాయించిన భూములను వెనక్కి తీసుకునే ప్రయత్నాలు అన్యాయమని ఆరోపించారు. 19 ఏళు ్లగా పేదలు తమ హక్కు కోసం ఎదురుచూస్తున్నారని, ఇకపై ఆలస్యం చేయకుండా వెంటనే పట్టాలు అందించి స్థలాలు చూపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఏ ఐ ఏ వై ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్, మండల అధ్యక్షులు కమ్మదానం నరసింహులు మాట్లాడుతూ గృహ స్థలాలు లేని కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఉద్యమం పూర్తిగా శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో కొనసాగుతుందని, అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే



ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు అప్పల రాజు, ప్రభు, రాష్ట్ర మీడియా కార్యదర్శి పానగారి యాదగిరి, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు వినయ్ కుమార్, చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, మొయినాబాద్ మండల ఉపాధ్యక్షులు ఏర్పుల దయాకర్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు,

# సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన








**తలకొండపల్లి జూలై08 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకి ఫంక్షన్ హాల్‌లో ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం బుధవారం ఐదవ రోజుకు చేరుకుంది.ఉచిత కంటి వైద్య శిబిరం ఐదు రోజులుగా శిబిరానికి 4,300 మందికిపైగా శిబిరాన్ని సందర్శించగా, 2,520 మందికిపైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించిగా 1,618 మందికిపైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు.142 మంది కంటి శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా శిబిరాన్ని సందర్శించిన తలకొండపల్లి ఎస్ఐ శేఖర్ మాట్లాడుతు...గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి వైద్య సేవలను పూర్తిగా ఉచితంగా అందించడం నిజంగా అభినందనీయమైన విషయమన్నారు.సాధారణంగా కంటి శస్త్రచికిత్సలు చేయించుకోవడానికి పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంటాయని, అలాంటి వారికి ఎలాంటి ఖర్చు లేకుండా కంటి పరీక్షలు,ఉచిత కంటి అద్దాలు,అవసరమైన వారికి శుక్లాల శస్త్రచికిత్సలు అందించడం ఎంతో గొప్ప సేవ అని కొనియాడారు.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రజా సేవను బాధ్యతగా భావిస్తూ నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని, వేలాది మంది ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు.ఈ శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అనంతరం ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న ఈ మెగా ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి లభిస్తున్న అపూర్వ స్పందన ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందన్నారు.ఐదు రోజుల వ్యవధిలోనే వేలాది మంది శిబిరాన్ని సందర్శించి ఉచిత కంటి పరీక్షలు, కంటి అద్దాలు,శుక్లాల శస్త్రచికిత్సల సేవలను పొందడం ఈ కార్యక్రమం విజయానికి నిదర్శనమని పేర్కొన్నారు,గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ నెల 10వ తేదీ వరకు ఉచిత కంటి పరీక్షలు, 12వ తేదీ వరకు కంటి శుక్లాల శస్త్రచికిత్సలు కొనసాగనున్నందున తలకొండపల్లి మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.భవిష్యత్తులో కూడా ఐక్యత ఫౌండేషన్ ద్వారా విద్య,వైద్యం,ఉపాధి,నైపుణ్యాభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజలకు అందించే దిశగా సుంకిరెడ్డి కృషి కొనసాగుతుందని తెలిపారు.ఐదవ రోజు 1,100 మందికిపైగా శిబిరాన్ని సందర్శించారు, 710 మందికిపైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.440 మందికిపైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు, 30 మంది కంటి శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపికయ్యారు, రెండవ రోజు కొనసాగిన కంటి శుక్లాల ఆపరేషన్లలో మరో 34 మంది పేషెంట్లకు విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేశామని ఐక్యత ఫౌండేషన్ నిర్వహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో.. సర్పంచ్ లు కళ్యాణ్ నాయక్, ఉపసర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ సర్పంచ్ నరేందర్ గౌడ్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు విజయ్ కుమార్,రఘు, యాదయ్య ,మల్లేష్,శ్రీపతి, శేఖర్,శివ కాకి, భాస్కర్, సాయి కిరణ్, శంకర నేత్రాలయ వైద్య బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాజీలేని పోరాటాల వల్ల ఎస్సీ వర్గీకరణ విజయం
విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య
ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
వర్గీకరణ ఫలాలు సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ దే

**యాచారం, జులై 08 (ప్రజాజ్యోతి):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ కోసం రాజీలేని పోరాటాల ద్వారా విజయం సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ దే అని విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య చెప్పారు. 32 వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నందివనపర్తిలో ఎమ్మార్పీఎస్ నాయకులు జెండాను ఎగరేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడారు. అవగాహన, హక్కుల చైతన్యం లేని ఆత్మన్యూనతతో బాధపడే జాతుల్ని ఐక్యం చేసి లక్షలాది మంది ద్వారా ఒక్కటి చేసి లక్షల మందిలో చైతన్యం తీసుకొస్తూనే పాలకుల మెడలు వంచి వర్గీకరణ పలాలు జాతికి అందించారని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం, వికలాంగుల పెన్షన్, వృద్ధుల వితంతుల పెన్షన్, మహిళలపై అత్యాచారాలను అరికట్టడం కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, రేషన్ బియ్యం కోటా పెంపు, ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ల కల్పనకు అనేక ఉద్యమాలు ద్వారా ఫలితాలు సాధించిందన్నారు.



# హెచ్‌పీ గ్యాస్ సిలిండర్ల బ్లాక్ విక్రయాలపై ఆరోపణలు





**అల్వాల్, జూలై 8: ప్రజా జ్యోతి** హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల పంపిణీలో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గృహ వినియోగానికి ఉద్దేశించిన సిలిండర్లను బ్లాక్‌లో ఒక్కోటి సుమారు రూ.2,000కు విక్రయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదే సమయంలో, సాధారణ వినియోగదారులు బుకింగ్ చేసినప్పటికీ రోజులు తరబడి సిలిండర్ల కోసం ఎదురుచూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, ఎలాంటి అధికారిక బుకింగ్ లేకుండానే ఓ స్వీట్ షాప్‌కు గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు మళ్లిస్తున్నారా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. దీంతో బుకింగ్ చేసిన వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సకాలంలో సిలిండర్లు అందక ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత ఆయిల్ కంపెనీ విజిలెన్స్ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయాలని, అక్రమాలు జరిగి ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రపంచ విద్యా విధానాలు.. చేవెళ్లలో అమలే లక్ష్యం

- జర్మనీ--స్విట్జర్లాండ్ పర్యటన అనుభవాలు పంచుకున్న ప్రిన్సిపాల్ డా. కాంచనలత..
- అకడమిక్ లెవల్--14 ప్రొఫెసర్లకు ఘన సన్మానం



**చేవెళ్ల, జూలై 8(ప్రజా జ్యోతి):** ప్రపంచ స్థాయి విద్యా విధానాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చేవెళ్లలో అమలు చేసి విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య అందించడమే లక్ష్యమని కళాశాల ప్రిన్సిపాల్ డా. చి. కాంచనలత తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ డా. కాంచనలతతో పాటు కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (సీఏఎస్) ద్వారా అకడమిక్ లెవల్--14 ప్రొఫెసర్లుగా గుర్తింపు పొందిన డా. ఎం. రమేష్‌బాబు, డా. ఎం.ఏ. మాలిక్‌లకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి బృందంతో జర్మనీ--స్విట్జర్లాండ్ దేశాల్లో జరిగిన ఉన్నత విద్యా అధ్యయన పర్యటన ముగించుకుని వచ్చిన డా. కాంచనలతకు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జర్మనీ, స్విట్జర్లాండ్‌లోని విశ్వవిద్యాలయాల్లో అమలవుతున్న పరిశోధన ఆధారిత బోధన, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ--విద్యాసంస్థల అనుసంధానం, డిజిటల్ విద్య, విద్యార్థి కేంద్రిత అభ్యాస విధానాలను కళాశాలలో అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. 'విజన్--2030' లక్ష్యాలకు అనుగుణంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చేవెళ్లను రాష్ట్రంలోనే ఆదర్శ ఉన్నత విద్యా సంస్థగా తీర్చిదిద్దేందుకు అధ్యాపకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, దాతలు, సమాజం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం అకడమిక్ లెవల్--14 ప్రొఫెసర్లుగా గుర్తింపు పొందిన డా. చి. కాంచనలత, డా. ఎం. రమేష్‌బాబు, డా. ఎం.ఏ. మాలిక్‌లను ఘనంగా సన్మానించారు. అలాగే కళాశాల అభివృద్ధికి విశేష సేవలందించిన సీనియర్ ప్రముఖులు గోపాలాచారి, బాల్‌రెడ్డిలను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, ఆహ్వానితులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్త శంకర్ మృతిపై మంత్రుల సంతాపం






**కార్యకర్త కుటుంబానికి అన్ని విధాలు అండగా ఉంటాం**

**శంకర్ కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేసిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వాకిటి శ్రీహరి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**తలకొండపల్లి,జూలై08 (ప్రజాజ్యోతి)** గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఏదుల శంకర్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి,కల్వకుర్తి ఎమ్మెల్యే శ్రీరెడ్డి నారాయణరెడ్డిలు పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఏదుల శంకర్ మిడ్జిల్ మండల కేంద్రంలో ఈనెల 4న జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 20 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో కృతజ్ఞత సభ నిర్వహించారు.అ సభకు హాజరైన ఏదుల శంకర్ కళాకారులు పాడుతున్న పాటలపై ఆయన డ్యాన్స్ చేస్తూ ఆనందంగా గడుపుతూ అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు.వెంటనే స్థానికులు గుర్తించి హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. నాలుగు రోజులపాటు చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున ఏదుల శంకర్ మరణించారు.ఈ విషయం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి,రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరిలకు సమాచారం అందించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేశాల మేరకు బుధవారం సాయంత్రం ఏదుల శంకర్ ఇంటికి చేరుకుని మంత్రులు శంకర్ చిత్రపటానికి పూలమాల వేసి సంతాపం వ్యక్తం చేశారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.తధానంతరం ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల రూపాయల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.మృతి చెందిన శంకర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని స్థానికుల కోరిక మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రులు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున,పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్,పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి,మాజీ అధ్యక్షులు డోకురు ప్రభాకర్ రెడ్డి,టీపీసీసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాములు,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శ్రీదేవి,నాయకులు భగవాన్ రెడ్డి,గూడూరు శ్రీనివాస్ రెడ్డి,కాకి కృష్ణ,దశరథం,ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి,ఎమ్మార్వో కే.రమేష్ కుమార్,ఎంపీడీవో సీతారామమ్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,డేవిడ్, రవిందర్ నాయక్,ఆవంచ నరసింహారెడ్డి, అజీమ్,రేణు రెడ్డి,ఆరీఫ్, చెన్నకేశవులు, యాదయ్య, మల్లేష్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

**నల్గొండ :** రెండుసార్లు ఎమ్మెల్యేగా చేసినా సొంత ఇల్లు, కారు కూడా లేకుండా కేవలం ఒక పాత స్కూటర్‌తో సాధారణ జీవితం గడిపిన అసలు సిసలైన 'ప్రజల మనిషి', కాంగ్రెస్ సీనియర్ నేత కొమ్మిడి నర్సింహారెడ్డికి తెలంగాణ ప్రభుత్వం అత్యున్నత గౌరవం కల్పించింది. భువనగిరి మాజీ ఎమ్మెల్యే అయిన నర్సింహారెడ్డి నిన్న తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఆయన అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశాల మేరకు జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది.రాజకీయాల్లో నీతికి, నిజాయతీకి బ్రాండ్ అంబాసిడర్‌లా బతికిన నర్సింహారెడ్డి లాంటి గొప్ప నిరాడంబర నాయకుడికి ఈ రకమైన గౌరవం దక్కడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. తనకున్న వందలాది ఎకరాల భూమిని పేదలకు రాసిచ్చి 'భూదాన రెడ్డి'గా పేరు తెచ్చుకున్న ఆయన, చివరి రోజుల్లో అద్దె ఇంట్లో ఉంటూ కన్నుమూశారు.ఈ అరుదైన ప్రజా నాయకుడికి తుది వీడ్కోలు ఘనంగా పలికేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీలకు సీఎస్ సంజయ్ జాజు కీలక ఆదేశాలు జారీ చేశారు. నర్సింహారెడ్డి స్వగ్రామమైన బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లిలో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని పోలీస్ బందోబస్తు, ఇతర ఏర్పాట్లను యంత్రాంగం చకచకా పూర్తి చేస్తోంది.

## వానలు లేకపోయిన గోదావరి

**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ప్రతి ఏటా ఈ సమయానికి కురవాల్సిన సాధారణ వర్ష శాతం కంటే తక్కువ శాతం వర్షాలు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో కురిశాయి. ఇదంతా ఒకవైపు. మరోవైపు గోదావరి నది నీటి మట్టం అంతకంతకు పెరుగుతోంది. క్రమంగా గోదావరి ఉగ్రరూపం దాలుస్తోంది. దీనికి కారుణం... ఎగువన మహారాష్ట్ర, ఒడిసా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో దంచికొడుతున్న వర్షాలే. భారీ వర్షాలతో గోదావరి ఉపనదులు పొంగిపొర్లుతూ గోదావరిలోకి వచ్చి చేరుతున్నాయి. దీంతో వరద ప్రవాహం భారీగా పెరిగింది. పోలవరం ప్రాజెక్టుకు ఏకంగా లక్ష క్యూసెక్కుల నీరు ఉరకలెత్తుతోంది. దీంతో, అలర్ట్ అయిన జలవనరుల శాఖ అధికారులు 48 గేట్లను ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.అయితే, స్పిల్‌వే నుంచి వరద నీరు ఊహించని వేగంతో దూసుకురావడంతో.. స్పిల్ చానల్ మధ్య 902 హిల్ నుంచి మహానందీశ్వరస్వామి టెంపుల్ వరకు ఉన్న మట్టి, రాతి రవాణా కాజ్‌వేకు గండిపడింది. ప్రాజెక్టు పనుల కోసం వాహనాలు తిరిగేలా నిర్మించిన ఈ కాజ్‌వే వరద తాకిడికి కొట్టుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి.ఇటు దిగువన ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద కూడా గోదావరి నీటిమట్టం శరవేగంగా పెరుగుతోంది. ప్రవాహం ఇంతకంటే ఎక్కువైతే, బ్యారేజ్ గేట్ల ఎత్తి నీటిని నేరుగా దిగువకు వదిలేస్తారు. కిందకు వదిలిన నీరంతా సముద్రంలో కలవనుంది.

## పవన్ వీరాభిమాని మృతి



**వరంగల్ :** అభిమానిని కలవడానికి స్టార్ హీరోగా కాదు.. ఆప్తుడిలా అతడి ఇంటి గుమ్మం దాటారు పవన్ కళ్యాణ్. మంచానికే పరిమితమైన ఆ బాలుడి చేతిని పట్టుకుని ధైర్యం చెప్పారు. "మనిద్దరం కలిసి ఉస్తాద్ సినిమా చూద్దాం.. ఉస్తాద్ 2 వస్తే నువ్వే నా స్పెషల్ గెస్ట్" అని ప్రేమగా మాటిచ్చారు. కానీ ఆ కల నిజమయ్యేలోపే.. ఆ అభిమాని ఈ లోకాన్ని విడిచిపెట్టాడు.హనుమకొండ హనుమాన్ నగర్‌కు చెందిన 17 ఏళ్ల పొనుగంటి నిరంజన్ గత కొంతకాలంగా అరుదైన న్యూరోమస్క్యులర్ జన్యు వ్యాధితో పోరాడుతున్నాడు. చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చేరిన అతడి ఆరోగ్యం రోజురోజుకూ క్షీణించింది. వైద్యుల ప్రయత్నాలు ఫలించక బుధవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచాడు. ఈ వార్తతో కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు తీవ్రగ్భ్రాంతికి గురయ్యారు.నిరంజన్‌కు పవన్ కళ్యాణ్ అంటే ప్రాణం. పవన్ పాటలు, డైలాగ్‌లతో చేసిన అతడి వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆ విషయం పవన్ దృష్టికి చేరింది. వెంటనే జూన్ 17న స్వయంగా అతడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. కొద్దిసేపు అతడి పక్కనే కూర్చుని మాట్లాడారు. ప్రేమగా హత్తుకుని ధైర్యం చెప్పారు. "అందరూ నన్ను 'చోటా గబ్బర్ సింగ్' అని పిలుస్తారు" అని నిరంజన్ చెప్పినప్పుడు పవన్ కూడా చిరునవ్వుతో ఆనందం వ్యక్తం చేశారు.వెళ్లే ముందు బహుమతులు, తిరుమల శ్రీవారి ప్రసాదాలను అందిస్తూ త్వరలో మళ్లీ కలుద్దామని చెప్పారు. తనకు కుక్కపిల్లను పెంచుకోవాలని ఉందని నిరంజన్ చెప్పగా.. ఆరోజే కుక్క పిల్లను అందించారు. అయితే ఆ ఆప్యాయ భేటీ జ్ఞాపకంగా మిగిలిపోగా.. కొన్ని రోజులకే నిరంజన్ మృతి చెందడం ప్రతి ఒక్కరినీ కలచివేస్తోంది. ఒక అభిమాని చివరి కోరికను నెరవేర్చాలని కోరుకున్న హీరో.. ఇప్పుడు అదే అభిమానిని కోల్పోవాల్సి రావడం అభిమానులను తీవ్ర భావోద్వేగానికి గురిచేస్తోంది.

# ఉగ్రామ్ అద్భుతం... తెలంగాణ స్టార్టప్ రెడీ

**హైదరాబాద్ :** తెలంగాణకు చెందిన రక్షణ స్టార్టప్ 'ద్వీప డిఫెన్స్' డీఆర్డీవోతో కలిసి అద్భుతం చేసింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత స్వదేశీ ఆయుధాల తయారీపై డీఆర్డీవో దృష్టి పెట్టింది. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా కేంద్రం కూడా రక్షణ బడ్జెట్ పెంచింది. ఈ నేపథ్యంలో తెలంగాణకు చెందిన స్టార్టప్ 7.6251 ఎంఎం క్యాలిబర్‌లో ఉగ్రం(జఉఖీంఓ) అనే దేశీ రైఫిల్‌ను అభివృద్ధి చేసింది. ఈ ప్రాజెక్టును కేవలం 100 రోజుల్లోనే డిజైన్ చేసి, నమూనా తయారు చేయడం రక్షణ రంగంలో వేగాన్ని పెంచింది. సాధారణంగా ఆయుధాల అభివృద్ధికి సంవత్సరాలు పట్టే పరిస్థితుల్లో ఈ వేగం ఆత్మనిర్భర భారత్ లక్ష్యానికి బలం చేకూర్చుతోంది.ఉగ్రమ్ రైఫిల్ భారత సైన్యం, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నిర్వహించిన కఠినమైన పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసింది. దీంతో కేంద్ర సాయుధ పోలీసు బలగాలు ఈ రైఫిల్‌ను తమ ఆయుధభండారంలో చేర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. సాధారణంగా విదేశీ ఆయుధాలపై ఆధారపడే సీఏపీఎఫ్‌కు దేశీ రైఫిల్ అందుబాటులోకి రావడంతో ఖర్చు తగ్గడం, సరఫరా భద్రత పెరగడం, నిర్వహణ సౌలభ్యం వంటి ప్రయోజనాలు ఏర్పడతాయి.డీఆర్డీవోకి చెందిన ఆయుధ పరిశోధన, అభివృద్ధి సంస్థతో స్టార్టప్ సంయుక్తంగా పని





చేయడంతో ఈ వేగం సాధ్యమైంది. ప్రైవేట్‌రంగ స్టార్టప్‌లు తమ సౌలభ్యం, ఆవిష్కరణ సామర్థ్యం, త్వరిత నిర్ణయాలతో డీఆర్డీవో సాంకేతిక నైపుణ్యాన్ని మిళితం చేస్తున్నాయి. ఇది రక్షణ రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యం ఎంత ముఖ్యమో చాటుతోంది. 100 రోజుల్లో డిజైన్ నుంచి నమూనా వరకు పూర్తి చేయడం భవిష్యత్తులో అత్యవసర అవసరాలకు త్వరితంగా స్పందించే సామర్థ్యాన్ని నిరూపిస్తోంది.

ఈ విజయం రక్షణ రంగంలో దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. సీఏపీఎఫ్‌కు వంటి పెద్ద సంఖ్యలో ఆయుధాలు అవసరమయ్యే బలగాలకు స్థానికంగా ఉత్పత్తి అయ్యే రైఫిల్‌లు అందుబాటులోకి రావడం వల్ల దేశీయ ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. తెలంగాణ వంటి రాష్ట్రాల్లో రక్షణ స్టార్టప్‌లు వృద్ధి చెందడం దేశవ్యాప్తంగా రక్షణ తయారీ పర్యావరణ వ్యవస్థను బలపరుస్తోంది.ఉగ్రం విజయం తర్వాత ఇలాంటి స్టార్టప్‌లు మరిన్ని ఆయుధాలు, సామగ్రి అభివృద్ధిలో ముందుకు రావడానికి మార్గం సుగమం అవుతోంది. డీఆర్డీవోతో సహకారం కొనసాగితే, భారత్ రక్షణ రంగంలో ప్రపంచ స్థాయి ఆవిష్కరణలు సాధించే అవకాశాలు పెరుగుతాయి. ఈ మోడల్ ఇతర రంగాల్లో కూడా ప్రైవేట్ రంగం, ప్రభుత్వ సంస్థల మధ్య సహకారానికి ఆదర్శంగా నిలుస్తుంది.

## బెంగలూరు తరహాలో కోకాపేట నిర్మాణాలు

**హైదరాబాద్ :** పశ్చిమ హైదరాబాద్‌లోని ఐటీ, కమర్షియల్ హబ్ శరవేగంగా విస్తరిస్తోంది. అంతర్జాతీయ ప్రాపర్టీ కన్సల్టెన్సీ నివేదికలు వెల్లడించిన తాజా గణాంకాల ప్రకారం.. కోకాపేట నియో-పోలిస్ ఫేజ్-2 లేఅవుట్లలో వాణిజ్య స్థలాల ధరలు చదరపు గజానికి ఎన్నడూ లేని విధంగా సరికొత్త రికార్డు స్థాయి మార్కును తాకాయి. ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, బహుళ అంతస్తుల నిర్మాణాలకు లభిస్తున్న అనుమతులే ఇక్కడి భూములకు రెక్కలు రావడానికి ప్రధాన కారణం.ఒకప్పుడు బెంగళూరులోని ఎంజీ రోడ్ లేదా చెన్నైలోని ఓఎమ్ఆర్ ప్రాంతాలు దక్షిణాదిలోనే అత్యంత ఖరీదైన కమర్షియల్ స్థలాలుగా ఉండేవి. అయితే, గడిచిన కొద్దికాలంగా కోకాపేట పరిసర ప్రాంతాల్లో జరిగిన ప్రభుత్వ భూముల వేలం పాటలు , తాజా ప్రైవేట్ మార్కెట్ విశ్లేషణల ప్రకారం.. వాటన్నింటినీ వెనక్కి నెట్టి దక్షిణ భారతదేశంలోనే అత్యంత ఖరీదైన , అత్యున్నత స్థాయి వాణిజ్య హబ్‌గా కోకాపేట నియో-పోలిస్ అవతరించింది. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు , అంతర్జాతీయ టెక్ దిగ్గజాలు ఇక్కడ తమ కార్యాలయాలను స్థాపించేందుకు పోటీ పడుతుండటంతో ల్యాండ్ వాల్యూస్ భారీగా పెరిగాయి.నియో-పోలిస్ లేఅవుట్ ప్రత్యేకత ఏమిటంటే.. ఇక్కడ ఎలాంటి ఎత్తు పరిమితులు లేకుండా వందలాది అంతస్తులతో స్కై స్క్రాపర్ భవనాలను నిర్మించుకునే వెసులుబాటు ఉంది. దీనికి తోడు 100 నుండి 150 అడుగుల వెడల్పు గల ట్రంక్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ , పవర్‌లైన్ నెట్‌వర్క్, ఔటర్ రింగ్ రోడ్డుకు నేరుగా ఉన్న కనెక్టివిటీ వంటి మల్టీ-బిలియన్ డాలర్ల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇక్కడి భూములకు తిరుగులేని డిమాండ్‌ను తెచ్చిపెట్టాయి. ఈ వారం నమోదైన రికార్డు ధరలు పశ్చిమ హైదరాబాద్ శివార్ల రియల్ ఎస్టేట్ సామర్థ్యాన్ని అంతర్జాతీయ మార్కెట్ కు చాటిచెప్పాయి.ఈ స్థాయి రేట్లు కేవలం కమర్షియల్ ల్యాండ్స్ కే పరిమితం కాకుండా.. పరిసరాల్లోని నార్సింగి, గండిపేట, పుప్పాలగూడ వంటి మైక్రో-మార్కెట్లలోని రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్లు, లగ్జరీ విల్లాల ధరలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఒకవైపు ఇన్వెస్టర్లకు ఇది భారీ లాభాలను తెచ్చిపెడుతున్నా.. సాధారణ, మధ్యతరగతి కొనుగోలుదారులకు పశ్చిమ హైదరాబాద్ ప్రాపర్టీలు మరింత భారంగా మారనున్నాయి

# గ్రేటర్ ఎన్నికల నేపథ్యంలో ఓవైసీ వ్యూహం..

**హైదరాబాద్ :** ఎం ఐ ఎం చీఫ్? అసదుద్దీన్ ఓవైసీ చాలా రోజుల తర్వాత హైదరాబాద్ లో చిచ్చు రాజేశాడు. సోషల్ మీడియా వేదికగా సౌత్, వెస్ట్ హైదరాబాద్ నుంచి అనేక ప్రభుత్వ కార్యాలయాలను ఇతర ప్రాంతాలకు మార్చడం అన్యాయమని, ఇది సాధారణ ప్రజల్లో తప్పుడు సంకేతాలు పంపుతోందని వ్యాఖ్యానించారు. గుడిమాల్కాపూర్ మార్కెట్ తరలింపును ఆధారంగా చేసుకుని, నగరంలోని వివిధ జోన్ల మధ్య వివక్ష ఉందనే పెద్ద అంశాన్ని తెరపైకి తెచ్చారు. పాతనగరం సౌత్ పరిధిలోకి, మెహదీపట్నం-కార్వాన్ పరిసరాలు వెస్ట్ పరిధిలోకి వస్తాయి. ఈ నిర్ణయాలు ప్రాంతాల మధ్య అసమానతను పెంచుతున్నాయని, స్థానికుల భావోద్వేగాలను రెచ్చగొట్టాడు.ఇటీవలి సంవత్సరాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, శాంతిభద్రతను మెరుగుపరచడం, శివారు ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన కార్యాలయాలు, విభాగాలను రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని కొత్త భవనాలకు, తూర్పు-ఉత్తర శివార్లకు మార్చింది. ఇందులో కలెక్టరేట్ సంబంధిత విభాగాలు, వక్ఫ్ బోర్డ్ ప్రాంతీయ కార్యాలయాలు, పోలీస్ నిర్వహణ కార్యాలయాలు, మార్కెటింగ్ శాఖ నోడల్ కార్యాలయాలు ఉన్నాయి. పాతనగరంలోని ఇరుకైన రోడ్లు, అధిక జనసాంద్రత వల్ల రోజూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. కొత్త ప్రాంతాల్లో విశాలమైన రోడ్లు, మెరుగైన కనెక్టివిటీ, ఆధునిక సౌకర్యాలు ఉండటం వల్ల పరిపాలన సౌలభ్యం పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. శివార్ల అభివృద్ధి ద్వారా నగరం మొత్తం సమతుల్యంగా వృద్ధి చెందాలనేది లక్ష్యంఓవైసీ ఇలా జోన్ల వారీగా అసంతృప్తిని బయటపెడుతున్నారనేది బలమైన రాజకీయ కారణాలు ఉన్నాయి. పాతనగరం ఎంఐఎంకు ఎప్పటి నుంచో బలమైన ఆధారం. అయితే వెస్ట్ జోన్‌లో ఐటీ కారిడార్ విస్తరణ వల్ల మెహదీపట్నం, కార్వాన్, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి వంటి ప్రాంతాల్లో జనాభా మార్పులు పార్టీకి కొత్త సవాళ్లను తెస్తున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఉద్యోగులు, కుటుంబాలు నివసించడం వల్ల స్థానిక సంప్రదాయ ఓటర్ల నిష్పత్తి మారుతోంది. ఈ ప్రాంతాల నుంచి ప్రభుత్వ కార్యాలయాలు లేదా వ్యాపార కేంద్రాలు శివార్లకు తరలిపోతే, స్థానిక మైనారిటీల ఆర్థిక వనరులు దెబ్బతినడమే కాక, చిన్న వ్యాపారులు, రోజువారీ కూలీలు ప్రభావితమవుతారు. గుడిమాల్కాపూర్ వంటి సాంప్రదాయ మార్కెట్లు స్థానిక ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైనవి. అందుకే ప్రభుత్వం సౌత్, వెస్ట్ హైదరాబాద్‌ను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తోందనే భావోద్వేగ అంశాన్ని ఉపయోగిస్తున్నారు.సాధారణ పరిపాలనా మార్పులను కూడా ప్రాంతీయ వివక్షగా చిత్రీకరించడం ద్వారా, పాతనగరంలోని కొత్త ఓటర్లను, వెస్ట్ హైదరాబాద్‌లోని వ్యాపార వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏకం చేయాలనేది ఓవైసీ ప్రధాన ప్రణాళిక. నగర అభివృద్ధి అంతా హైటెక్ సిటీ లేదా ఉత్తర హైదరాబాద్ వైపు మాత్రమే జరుగుతోందని, సౌత్-వెస్ట్ ప్రాంతాలను పాలకులు వదిలేస్తున్నారని బలంగా ప్రచారం చేసి, రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో తమ ఓటు బ్యాంకును రక్షించుకోవడానికి ఈ భౌగోళిక వ్యూహాన్ని అనుసరిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ విధానం ద్వారా స్థానిక సంఘాల్లో ఐక్యతను పెంపొందించి, ప్రత్యర్థి పార్టీల ప్రభావాన్ని తగ్గించాలనేది ఓవైసీ లక్ష్యంగా కనిపిస్తోంది.ఈ వివాదం మరింత రాజకీయ దుమారానికి దారితీసే అవకాశం ఉంది. స్థానిక సంఘాల నుంచి నిరసనలు, ప్రజా ఉద్యమాలు రావచ్చు. ఇదే సమయంలో ప్రభుత్వం మరోవైపు నగరం మొత్తం అభివృద్ధిని నొక్కి చెప్పి, తరలింపు నిర్ణయాలను సమర్థించవచ్చు. ఓవైసీ ఈ అంశాన్ని ఎక్కువగా ఉపయోగిస్తే, ఎన్నికల సమయంలో ఓటర్ల మధ్య చర్చలు ఎక్కువవుతాయి. ఈ చర్చ నగర అభివృద్ధి, ప్రాంతీయ సమతుల్యత, రాజకీయ